మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com    epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 131 | 07 మంగళవారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




# పొగాకు పై 22 ఏళ్ల నిశ్శబ్ద పోరాటం

దేశ స్థాయిలో "టుబాకో కంట్రోల్ హీరో"గా మాచన రఘునందన్

రాష్ట్రపతి భవన్ నుంచి "హలో..యే..రఘునందన్ మాచన హై... అనే పిలుపు

ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం



**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ ఏప్రిల్ 6**

పొగాకు వ్యసనం సమాజాన్ని క్రమంగా కుదేలు చేస్తున్న నేపథ్యంలో,ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగి తన నిస్వార్థ కృషితో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు.ఆ వ్యక్తి పేరు మాచన రఘునందన్. ఆయన చేసిన సేవలకు గాను టుబాకో నియంత్రణలో అత్యున్నత గౌరవమైన "టుబాకో కంట్రోల్ హీరో" అవార్డు ఆయనను వరించింది.

మిగతా 2 లో

# ప్రజారోగ్యంపై వాకథాన్

## జెండా ఊపిన మంత్రి దామోదర

**హైదరాబాద్,ఏప్రిల్ 6నేషనలిస్ట్ వాయిస్**



శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగా దృఢంగా ఉండగలమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ మేరకు పీవీ మార్గ్ జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు ఏర్పాటు చేసిన వాకథాన్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. వాకథాన్‌లో పాల్గొన్న వారితో కలిసి మంత్రి జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు నడిచారు. కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ వారం రోజుల పాటు ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు.

# కేరళ సిఎంతో చర్చకు సిద్ధమని రేవంత్ సవాల్

## తెలంగాణ ప్రభుత్వంపై విజయన్ విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్ 6నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేరళ సిఎం సపినరయ్ విజయన్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వంపై కేరళం సీఎం పినరయి విజయన్ విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. తెలంగాణ అభివృద్ధిపై మీతో చర్చకు తాను సిద్ధమని కేరళం సీఎం పినరయి విజయన్‌కి సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఏప్రిల్ 7వ తేదీన కేరళ రాజధాని తిరువనంతపురంలో ముఖాముఖి చర్చకు సిద్ధమని పినరయి విజయన్‌కు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. తెలంగాణలోని పాత డేటాతో సీఎం విజయన్ విమర్శలు చేశారని వివరించారు. 2023 డిసెంబర్ నాటికే ఆ పాత డేటా శకం ముగిసిందన్నారు. తెలంగాణ వృద్ధి రేటు టాప్‌లో ఉందని వివరించారు. 2024-25లో తెలంగాణ జీఎస్‌డీపీ 10.1 శాతం వృద్ధి సాధించిందని తెలిపారు. పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేశామని చెప్పారు. అలాగే 25.36 లక్షల మంది రైతులకు




లబ్ది చేకూర్చామని తెలంగాణ సీఎం సోదాహరణగా వివరించారు. గడచిన 28 నెలల్లో 67,763 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని గణాంకాలతో సహా వివరించారు. కేరళంలో బ్రెయిన్ డ్రైన్ పెరిగిపోయిందంటూ సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఆ రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధి సైతం కుంటు పడిందని తెలిపారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

## ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం

## 47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్

**అమరావతి,ఏప్రిల్ 6నేషనలిస్ట్ వాయిస్**



బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్ధవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు.

# ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ

## దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మృతి



**టెహ్రాన్,ఏప్రిల్ 6నేషనలిస్ట్ వాయిస్**

ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అమెరికన్-జియోనిస్ట్ శత్రువు తెల్లవారుజామున జరిపిన క్రిమినల్ టెర్రరిస్ట్ దాడిలో తమ ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మజీద్ ఖాదేమీ మరణించారని, ఆయన తన ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక వ్యక్తి అని ఐఆర్‌జీసీ వెల్లడించింది. గత ఏడాది జూన్ 12న ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో జనరల్ మమహ్మద్ కజేమీ మరణించడంతో ఆయన స్థానంలో మజీద్ ఖాదేమీ బాధ్యతలు చేపట్టారు.

# ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడవు

## సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. రాష్ట్రంలో నిర్వహించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పునఃపరిశీలించాలని ప్రత్యేక విస్తృత పునర్విచారణ ట్రిబ్యునల్స్‌ను ఆదేశించింది. ఓటరు లిస్ట్ నుంచి పేర్లను తొలగించడానికి న్యాయాధికారులు ఇచ్చిన కారణాలతో సహా మొత్తం పత్రాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని సూచించింది. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను నిర్ణయించేందుకు ట్రిబ్యునళ్లు అనుసరించాల్సిన విధానాలను సూచించేందుకు.. ముగ్గురు మాజీ న్యాయమూర్తులతో ఒక ప్యానల్ ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంఆదేశించింది. ట్రిబ్యునల్స్ పనితీరుకు సంబంధించిన పరిపాలనాపరమైన అంశాలనూ పర్యవేక్షించాలని సూచించింది. ఓటర్లు ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లోనూ తమ అప్పీళ్లను దాఖలు చేయడానికి వీలుగా రసీదులు జారీ చేయాలని జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయాన్ని ఆదేశించింది.

# బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఊరూవాడా జెండా ఎగరేసిన పార్టీ శ్రేణులు

## రాష్ట్ర కార్యాలయ వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు పివిఎస్ మాధవ్

## పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్6నేషనలిస్ట్ వాయిస్**

ఏపీ వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగురవేసి ... నాయకులు, కార్యకర్తలకు స్వీట్‌లు తినిపించారు మాధవ్. నేటి నుంచి గ్రామపంచాయతీల్లో బీజేపీ ఆధ్వర్యంలో 'మన ఊరు.. మన జెండా' పేరుతో కార్యక్రమం ప్రారంభంకానుంది. దేశంలో విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం చేసిందని పీవీఎన్ మాధవ్ తెలిపారు. అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ అనేక రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టిందన్నారు. పొత్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి నుంచి సంపూర్ణ మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు బీజేపీ బలపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు.



# హామీలను అమలు చేసిన ఘనత మాది

## -పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీలకు కార్యరూపం

## -మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క

**ఆదిలాబాద్,ఏప్రిల్6నేషనలిస్ట్ వాయిస్**

అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం.

# ఫీడర్ ఛానల్ పనులపై కలెక్టర్ కు వినతి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ ఏప్రిల్ 6**

ఫీడర్ ఛానల్ పనుల పూర్తి కోసం కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.

సాగునీటి ప్రధాన ఆధారం ఫీడర్ ఛానల్ అయినప్పటికీ,ప్రస్తుతం పనులు పూర్తి కాకపోవడంతో పనికిరాని స్థితిలో ఉంది. దీనివల్ల రైతులు పంటలు పండక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ కలెక్టర్ కు సోమవారం గ్రీవెన్స్ డే లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఆయన మాట్లాడుతూ ఫీడర్"ఫీడర్ ఛానల్ పనులు పూర్తి కాకపోవడంతో మా ప్రాంతంలో వ్యవసాయం నీరు అదడంలేదు ఈ ఫీడర్ ఛానల్ పనులు పూర్తి అయితే మూడు గ్రామాలకు కొండాపురం,పుల్లెంల, బోడంగపర్తి ఈ మూడు గ్రామాలలోని కొన్ని వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది అని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి పనులు ప్రారంభించాలి"అని కోరారు.జిల్లా కలెక్టర్ సమస్యను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

## నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ

## సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఎప్రిల్ 06**




జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని,అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని,ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని,కమిషనర్ సిహెచ్.ప్రియాంక ప్రకటనలో తెలిపారు.అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని,కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగ లక్ష్మీ గణపతి యంత్ర ప్రతిష్టాపన

## హాజరైన రాజకీయ ప్రముఖులు భక్తులు

**శంషాబాద్. ఏప్రిల్ 6. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ పట్టణంలోని రాల్లగూడ ప్రకాష్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి యంత్ర ప్రతిష్టాపన వేదమంత్రాలు చారణల మధ్యన భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . కాలనీ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి. మాజీ ఎంపీటీసీ బండి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయంలో యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ ప్రత్యేక పూజా కార్యక్రమాల లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణపతి హోమం. స్వస్తి పుణ్యాహవాచనం. సర్వతో భద్ర మండలి. నవగ్రహ పూజ గణపతి ఆవాహన కార్యక్రమాలను భక్తి సునీతలతో నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్. మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్. చేవెళ్ల మహేందర్. కొలను జగ్జీవన్ రెడ్డి. గాజుల రాహుల్. వంశీ యాదవ్ . దేవరంపల్లి బుచ్చిరెడ్డి. చక్రధర్ రెడ్డి. కొనమోల శ్రీనివాస్. చల్వేంద్రి వెంకట్ రెడ్డి. కాలనీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి కర్రీ ఈశ్వరయ్య. సుధాకర్ రెడ్డి. శివ. శ్రీనివాస్ యాదవ్. సుదర్శన్. సాగర్. బిక్షపతి. సతీష్. సంతోష్ రెడ్డి. యాదగిరి. సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.





# పొగాకు పై 22 ఏళ్ల నిశ్శబ్ద పోరాటం

మొదటిపేజీ తరువాయి

### 22 ఏళ్లుగా సాగుతున్న నిశ్శబ్ద పోరాటం

"సార్డ నో స్మోకింగ్ ప్లీజ్" అని వినయంగా చెప్పడం ఆయన అలవాటు.22 సంవత్సరాలుగా ఆయన ఈ మాటను వేలాది మందికి చెబుతూ,పొగాకు వ్యసనం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కృషి దేశవ్యాప్తంగా వైద్య నిపుణులు,సామాజిక కార్యకర్తల దృష్టిని మాత్రమే గాక అటు సుప్రీంకోర్టు ను ఇటు రాష్ట్రపతి భవన్ ను సైతం ఆకర్షించింది.

### వైద్యుడు కాదుడ కానీ సమాజానికి వైద్యుడే

వైద్యులు చెబుతున్న మాట ఒకటే"మేము రోగులకు చికిత్స చేస్తున్నాండ కానీ రఘునందన్ మాత్రం సమాజానికి చికిత్స చేస్తున్నారు."వైద్య వృత్తికి సంబంధం లేకపోయినా, సమాజ ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆయన చేస్తున్న కృషి అసాధారణమని నిపుణులు అభిప్రాయపడ్డారు.

### అత్యున్నత గౌరవం

పొగాకు నియంత్రణపై విశేషంగా పనిచేసే వ్యక్తులకు రిసోర్స్ సెంటర్ ఫర్ టొబాకో కంట్రోల్ ( ఆర్ సి టి సి) సంస్థ ప్రతి సంవత్సరం "టుబాకో కంట్రోల్ హీరో" అవార్డు అందిస్తుంది.దేశవ్యాప్తంగా ఎంపికైన 15 మందిలో మాచన రఘునందన్ మాత్రమే వైద్యేతర వ్యక్తి. అలాగే దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తిగా నిలిచారు.

### సాధారణ ఉద్యోగిడ అసాధారణ సేవ

ప్రస్తుతం ప్రభుత్వంలో డిప్యూటీ తహసీల్దార్గా పనిచేస్తున్న రఘునందన్, విలాసవంతమైన జీవితం గురించి ఆలోచించకుండా సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. పొగాకు వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించడం,యువతను దూరం చేయడం ఆయన జీవిత లక్ష్యంగా మారింది.

### నిశ్శబ్ద విప్లవం

రఘునందన్ చేస్తున్న ఈ కృషి ఒక "నిశ్శబ్ద విప్లవం"గా చెప్పవచ్చు.ఎలాంటి ప్రచారం లేకుండా,హడావుడి లేకుండా సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్న నిజమైన హీరో ఆయన.

### ప్రేరణగా నిలిచిన వ్యక్తిత్వం

మాచన రఘునందన్ అనే పేరు ఇకపై కేవలం ఒక అధికారి పేరు మాత్రమే కాదు. పొగాకు మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడిన ఒక ప్రేరణాత్మక వ్యక్తిత్వంగా చరిత్రలో నిలిచే పేరు.ఆయన పొందిన హీరో అవార్డు కేవలం ఒక గౌరవం కాదు నిస్వార్ధ సేవకు లభించిన కిరీటం.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**భద్రాచలం నేషనలిస్ట్ వాయిస్**

భద్రాచలం లిపట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గల బిజెపి పార్టీ కార్యాలయం వద్దఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జెండాను ఎగరవేయడం జరిగింది కార్యకర్తలు భక్తిశ్రద్ధలతోజండాకు వందనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ మోడీ ఆశయాలకు అనుగుణంగా ప్రేరేపితలైన వ్యక్తులు పార్టీలో అధికంగా జాయిన్ అవుతున్నారని జాయిన్ అవ్వాలని కోరారు మన ధర్మాన్ని మనం కాపాడుకోవడం కోసం ప్రతి హిందువు మేల్కొని బిజెపి పార్టీలో చేరాలని కోరారు,మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వటం హర్షణీయమన్నారు రాబోయే రోజులు గడ్డు రోజులుగా ఉన్నదన్న హిందువులు చైతన్యవంతులు కావాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య యుద్ధం వలన కొన్ని దేశాల్లో సంక్షోభం ఏర్పడిన మన దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొడత లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేటట్టు మన కేంద్ర గవర్నమెంట్ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఎలాంటి సంక్షోభం లేకపోవడం గమనించదగ్గ విషయం ఇది మోడీ గారి వలన సాధ్యం ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటేశ్వరరావు,గుమ్మల వెంకటేశ్వరరావు (జీవ )ఎసత్యనారాయణ, జొన్నాదుల రాజా, సింగల్ ప్రసాద్, వై సత్యనారాయణ, కే రామలింగం, పల్నాడు సుబ్బారావు గారు పాల్గొన్నారు



# విలీన మున్సిపాలిటీల పారిశుద్ధ్య కార్మికులకు గుడ్ న్యూస్

## వారికి జిహెచ్ఎంసి తో సమానమైన వేతనాలు

## చెల్లించనున్నట్లు తెలిపిన జోనల్ కమిషనర్ చంద్రకళ

**శంషాబాద్. ఏప్రిల్ 6. నేషనలిస్ట్ వాయిస్.**




శంషాబాద్ జోన్ పరిధిలోని పాత మున్సిపాలిటీలలో పనిచేసిన పారిశుద్ధ్య కార్మికుల జీతాలను పెంచుతున్నట్లు శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఓ ప్రకటనలో వెల్లడించారు. శంషాబాద్ జోన్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో, గతంలో మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తూ ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపు అంశానికి ఆమోదం లభించినదని ఆమె ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా, ఇప్పటివరకు పాత మున్సిపాలిటీ వేతనాల ప్రకారం వేతనాలు పొందుతున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇకముందు జీహెచ్ఎంసీ వేతనాల ప్రకారం జీతాలు చెల్లించబడతాయని వివరించారు.ఈ వేతన పెంపు నిర్ణయం పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి, వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు ఎంతో మేలు చేయనున్నదని వివరించారు. నగర పరిశుభ్రత, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం. జీహెచ్ఎంసీ ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. ఈ నిర్ణయం వలన శంషాబాద్ జోన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, వారి సేవలు ఇదే విధంగా ప్రజలకు అందించాలన చంద్రకళ కోరారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం బలోపేతానికి, కార్మికుల సంక్షేమానికి సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలియ చేశారు.

# నేడు శంషాబాద్ లో సిపిఆర్ పై అవగాహన సదస్సు

## ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ హనుమంత రెడ్డి

**శంషాబాద్. ఏప్రిల్ 6. నేషనలిస్ట్ వాయిస్.**



ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం శంషాబాద్ లో సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ పట్టణంలో శ్రీనివాస హాస్పిటల్ వద్ద ఈ సదస్సును ఏర్పాటు చేసినట్లు డాక్టర్ హనుమంత రెడ్డి తెలిపారు. ఇటీవల కాలంలో గుండెపోటు సంఘటనలు అధికంగా జరుగుతున్నాయని ఎవరైనా గుండె పోటుకు గురైన వెంటనే సి పి ఆర్ చికిత్స నిర్వహిస్తే ఆ వ్యక్తి ప్రమాదం నుండి బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు. గుండెపోటు వచ్చిన వెంటనే నిర్వహించే సిపిఆర్ విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. శ్రీనివాస హాస్పిటల్ లో రెండు విడతలుగా అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని అనుకోని పరిస్థితుల్లో గుండెపోటు వచ్చిన వారికి చేదోడుగా నిలవాలని సూచించారు. సకాలంలో సిపిఆర్ నిర్వహించడం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పొంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అల్లిపురం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఖమ్మం ఏప్రిల్ 06 నేషనలిస్ట్ వాయిస్**

ఖమ్మం నియోజకవర్గం. అల్లిపురం 15 డివిజన్ సోమవారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారంమార్క్ఫెడ్ వారి సౌజన్యంతో వి. వెంకటాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో అల్లిపురం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రనీ ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు మరియు డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ , డి సి ఓ గంగాధర్, వర్కింగ్ ఇంచార్జ్ ఉషశ్రీ , ఏవో కిషోర్ బాబు , ఏఈఓ దివ్య , కార్యదర్శి & ఇంచార్జ్ తిరుపతయ్య , రావూరి సైదా బాబు , సంక్రాంతి నాగేశ్వరావు , మురుమేకల నాగేశ్వరావు , పత్తిపాటి వీరయ్య , ఎన్నిగల నాగేశ్వరావు , ఎనిగళ్ళ బాబురావు , మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.









# ఘనంగా విద్యాసంస్థల అధిపతి బుచ్చిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**శంషాబాద్. ఏప్రిల్ 6. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ లోని ప్రముఖ విద్యాసంస్థల అధిపతి దేవరంపల్లి బుచ్చిరెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జేఏసీ కన్వీనర్ గా వ్యవహరించిన బుచ్చిరెడ్డి ఆ తర్వాత తన భార్య ను కౌన్సిలర్ గా గెలిపించుకున్నారు. టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న ఆయన పుట్టినరోజు వేడుకలను అభిమానులు బంధుమిత్రులు పార్టీ నాయకుల సమక్షంలో నిర్వహించారు. మాజీ హోం శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి . రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచర్ల శ్రీనివాస్. కోనమోల శ్రీనివాస్. కొలను ప్రదీప్ రెడ్డి సల్వేంద్రి వెంకట్ రెడ్డి, గుంటి చరణ్. చిన్న గండు రాజేందర్. వీరమల్ల హనుమంతు ముదిరాజ్. పరంధాములు తదితరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# లక్ష్మీ గణపతి యంత్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్

**శంషాబాద్. ఏప్రిల్ 6. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ పట్టణం రాల్లగూడ ప్రకాష్ నగర్ లో శ్రీ మహాగణపతి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నరుకుడా గ్రామ సర్పంచ్ శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. లక్ష్మీ గణపతి అనుగ్రహంతో ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెంది ప్రజలకు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాల్లగూడ కౌన్సిలర్ బండి శ్రీకాంత్ యాదవ్. బండి శ్రీధర్ యాదవ్. మోహన్ రెడ్డి. సతీష్. బాబు. బిక్షపతి ముదిరాజ్. సాయి. వంశీ. రాళ్లగూడ గ్రామస్తులు పాల్గొన్నారు.



# నూతన లేబర్ కోడ్ లపై అధికారులకు శిక్షణ

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 6(నేషనలిస్ట్ వాయిస్):**

సింగరేణి సంస్థలో నూతన లేబర్ కోడ్ లను అమలు చేయుట కొరకు కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమం సోమవారం మొదలైంది. హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశం నూతన లేబర్ కోడ్ లను అమలు చేసే విధానాన్ని కమిటీ సభ్యులకు వివరించారు. వేతనాల కోడ్–2019, పారిశ్రామిక సంబంధాల కోడ్–2020, సామాజిక భద్రత కోడ్–2020 ఓహెచ్ఎస్ అండ్ పని పరిస్థితుల కోడ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఏ విధమైన సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నూతన లేబర్ కోడ్ కు సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిఎం(హెచ్ఆర్డి) ఆర్.విజయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(ఎంపి) టి.శ్రీనివాస రావు, జిఎం(ఎంఎస్) బొజ్జ రవి, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం(ఫైనాన్స్) ఎన్.చక్రవర్తి, హెచ్ఓడి(ఐటి)బి.హరప్రసాద్, సంబంధిత అధికారులు హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 6(నేషనలిస్ట్ వాయిస్):**

పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్భంగా ఎస్పీ పరిశీలించారు. పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ నాగబాబు, ఎస్సై శ్రావణ్ సిబ్బంది పాల్గొన్నారు.




# గజ్వేల్ ధర్నాకు తరలిన మనోహరబాద్ మండల బీ ఆర్ఎస్ నేతలు

**తూప్రాన్, ఏప్రిల్, 6. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత గజ్వేల్ ఎమ్మెల్యే అయిన కేసీఆర్ క్యాంపు ఆఫీసులో కాంగ్రెస్ నాయకులు విధ్వంసకర ఘటనకు నిరసనగా సోమవారం గజ్వేల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి మనోహరబాద్ మండలం నుంచి ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఇమాంపూర్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న నాయకులు వాహనాల్లో తరలివెళ్లారు. తరలి వెళ్లినవారిలో ముఖ్య సీనియర్ నాయకులు లింగారెడ్డిపేట శివ్వగోని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పూల అర్జున్, బామని ప్రవీణ్ యాదవ్, నర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి-జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 6(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధి కారులను ఆదేశించారు. సోమ వారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసు కోకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గ దర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు.. కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన ఉమామహేశ్వరి 54 శాతం దివ్యాంగ సమస్యతో పెన్షన్ పొందుతూ ఉండగా గత కొన్ని నెలలుగా పెన్షన్ నిలిచి పోయినట్లు తెలిపారు. వికలాంగుల సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పునరుద్ధరణ కాలేదని పేర్కొన్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని తెలియజేస్తూ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం డీఆర్డీఓకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బానోతు తోలచంద్ తనకు కంపార్ట్మెంట్ నెం.17లో 5.19 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా బుక్ ఇప్పటివరకు అందలేదని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.సుజాతనగర్కు చెందిన నునావత్ కుమార్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని నాలుగు నెలలు గడిచినా మంజూరు కాలేదని కుటుంబ పోషణ కష్టంగా మారిందని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం జిల్లా పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పది గ్రామాల ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ వైద్యశాల లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా రాత్రివేళ వృద్ధులు పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలుపుతూ గ్రామంలో వైద్యశాల ఏర్పాటు చేయాలని కోరగా ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన రాణి పీజీ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని ఔట్సోర్సింగ్లో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.విద్యాసంస్థలపై పర్యవేక్షణ చేపట్టండి.. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలలో మెనూ ప్రకారం ఆహారం అందించడం జరగడం లేదని గుర్తించినట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, పాఠశాలలు మరియు వసతి గృహాల పర్యవేక్షణ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేపట్టాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వారంలోపల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉన్న లోపాలను గుర్తించి సరిచేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారులు హాజరు కాకపోవడంపై గల కారణాలు ఆరా తీసి ఇకపై తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని స్పందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 6(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను జిల్లాలో అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైభాగంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని స్వయం విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు.సోలార్ విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదపడటంతో పాటు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అదనంగా వినియోగించని విద్యుత్ను గ్రిడ్కు అనుసంధానం చేసి తిరిగి ఆదాయం పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఒక కోటి కుటుంబాలకు ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు.సబ్సిడీ వివరాలను తెలియజేస్తూ 2 కిలోవాట్ వరకు ప్రతి కిలోవాట్కు రూ.30,000, 3 కిలోవాట్ అంతకంటే ఎక్కువ సామర్థ్యంపై అదనంగా రూ.18,000 సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు.




పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్, బ్యాంక్ పాస్బుక్, ఫోటో అవసరమని తెలిపారు. అర్హులైన వినియోగదారులు అధికారిక వెబ్సైట్ pmsuryaghar.gov.in లో నమోదు చేసుకుని రాష్ట్రం, విద్యుత్ పంపిణీ సంస్థ, కస్టమర్ నంబర్ తదితర వివరాలను నమోదు చేసి ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, టీజీఎన్పీడీసీఎల్ ఎస్సీ జి.మహేందర్, టీజీఆర్ఈడీసీఓ జిల్లా మేనేజర్ పి.అజయ్ కుమార్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అటల్, అద్వానీల ఆశయ సాధనే లక్ష్యం:

**తూప్రాన్, ఏప్రిల్ 6. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**


భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. తాతాపాపన్నపల్లి, పాడాలపల్లి, అల్లాపూర్ గ్రామాలతో పాటు తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు మరియు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా వివరించారు.జనసంఘ్ నుండి బీజేపీ వరకు ప్రస్థానం జానకిరామ్ గౌడ్ మాట్లాడుతూ 1951లో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్ పార్టీకి పునాదిగా నిలిచిందన్నారు. "ఏక్ విధాన్, ఏక్ ప్రధాన్, ఏక్ నిషాన్" అనే నినాదంతో ప్రారంభమైన ఆ ప్రయాణం 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. పార్టీ తొలి అధ్యక్షుడు అటల్ బిహారీ వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి మహనీయుల కృషి వల్ల చిన్న స్థాయి నుండి దేశాన్ని పాలించే స్థాయికి ఎదిగిందన్నారు. మురళీ మనోహర్ జోషి వంటి మేధావుల ఆలోచనలు, పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన "అంత్యోదయ" సిద్ధాంతం పార్టీకి మార్గదర్శకంగా కొనసాగుతోందని చెప్పారు. మోదీ నాయకత్వంలో అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై ముందంజలో నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు కృషి వల్ల జిల్లాకు అనేక అభివృద్ధి పనులు, ఆసుపత్రి సదుపాయాలు, నిధులు లభిస్తున్నాయని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఆయన కృషి కొనసాగుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చందా అశోక్, బొల్లం సత్యనారాయణ, మన్నె స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రామ్ మోహన్ గౌడ్ పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ నర్సోజీ, సీనియర్ నాయకులు తాటి విఠల్, మున్సిపల్ జనరల్ సెక్రటరీ బ్రహ్మంపల్లి సంపత్ గౌడ్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షుడు వెంగళి నవీన్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సాయిబాబా యాదవ్ తదితరులు హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# బాధితుడికి ఎల్ఓసీ అందజేసిన నాయకులు

**ఏప్రిల్:6 (ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్)**

ఏర్గట్ల మండలం బట్టపూర్ గ్రామానికి చెందిన బుక నరేష్ మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుడికి ఆర్థిక సహాయం అందించేందుకు రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసీని అందించారు. ఈ సహాయాన్ని బాల్కొండ కాంగ్రెస్ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సహకారంతో బట్టపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బలే శ్రీనివాస్, సయ్యద్ రఫీ, గోలి కైలాష్, ఎల్ఓసిని అందజేశారు.



# పోలవరం జిల్లాలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నేషనలిస్ట్ వాయిస్ :ఏప్రిల్ 6 ::**

జాతీయ పార్టీ పీలుపు మేరకు ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంపచోడవరం నియోజవర్గం నూతన పోలవరం జిల్లా బిజెపి కార్యాలయం వద్ద సోమవారం బీజేపీ రంపచోడవరం మండల అధ్యక్షులు సొళ్ల విశ్వరెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ అసెంబ్లీ కన్వీనర్, సీనియర్ నాయకులు వీకా బుల్లి కొండలు దొర పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా బుల్లి కొండలు దొర మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ నేతృత్వంలో స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ఆవిర్భవించిందన్నారు.బిజెపి సిద్ధాంతం ,నేషన్ ఫస్ట్, పార్టీ నెక్ట్స్, సెల్ఫ్ లాస్ట్ నినాదమే బీజేపీ నీ తిరుగులేని శక్తిగా మార్చిందన్నారు. భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) మాట్లాడుతూ ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు దేశాన్ని సమర్థవంతంగా నడిపించే స్థితికి వచ్చి, వరుసగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జాతీయ భద్రతకు , దేశ అభివృద్ధి కోసం పెద్ద పీట వేసిందన్నారు.బిజెపి పట్ల దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని విశ్వసాన్ని వమ్ము చేయకుండా ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మంగరౌతు వీరబాబు,కారు లక్ష్మి, మాజీ జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి తుర్రం బాబురావు దొర, మాజీ మండల అధ్యక్షులు మూర్ల బాలు రెడ్డి, సోడి జంగం దొర కడబాల గోవింద్ రెడ్డి, పిమ్మే శీను, మల్లాది ధన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ జెండా అవిష్కరణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 06**


సోమవారం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కొండా గోపి. చేతుల మీదగా ఘనంగా జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండా గోపి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తారీఖున బీజేపీ పార్టీ ఆవిర్భవించిందని,పండిత్ దీన్ దయళ్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ లాంటి పెద్దలు పార్టీ వ్యవస్థాపకులుగా ఉండి పార్టీ నిర్మాణం చేసి, సిద్ధాంతాలకు కట్టుబడి వారి జీవితాలను త్యాగాలుచేసి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, 1984 లో మొట్టమొదటిసారిగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ కేవలం 2 స్థానాలు మాత్రమే గెలుచుకుని,1996-2004 మధ్యకాలం లో అటల్ బిహారి వాజ్పేయి మరియు అద్వానీ నాయకత్వంలో 1996లో 13 రోజులు పాటు, 1998లో 13నెలలు పాటు, 1999లో పూర్తి కాలం మూడుసార్లు కేంద్రంలో అధికారాని చేపట్టిందని, ఆ తర్వాత నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014 నుండి వరసగా స్పష్టమైన మెజారిటీతో అధికారంలో ఉంటూ దేశ సమగ్రతను కాపాడుతూ దేశం కోసం, ధర్మం కోసం అను నిత్యం పనిచేస్తూ. సోమవారం ప్రపంచ దేశంలోనే మోడీ నేత్రుత్వంలో అసాధ్యం కానీవి కూడా సుసాధ్యం చేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పతంగా నిలబెడుతున్నారని, అదేవిధంగా బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉంటూ, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ సిద్ధాంతాలకి కట్టుబడి ఉండాలని, బిజెపి పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తలకి పార్టీలో భవిష్యత్తు ఉంటుందని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ, గోదా మంగయ్య, సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, మద్దినేని వెంకటేశ్వర్లు, చెన్నూరి నాగచారి, జిల్లా కౌన్సిలర్ నెంబర్ ఆవులూరి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సిద్దు మియా, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, వేముల ఎల్లయ్య, దేశిన్ని గోపాల్ రావు, బల్లి పిచ్చా రావు, చింతల తాతారావు,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్య చెప్పిన గంటలోపే దగ్గరుండి చేపించిన సురేష్ నాయక్

**ఖమ్మం ఏప్రిల్ 06 నేషనలిస్ట్ వాయిస్**

సోమవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు ఆటోనగర్ లో నిన్న రాత్రి 10 గంటల సమయం లో వేలాడుతున్న సర్వీస్ వైర్ లని గుర్తు తెలియని వాహనం తెంపుకుంటూ వెళ్ళటం వళ్ళ షాపుల మీద మరియు కొన్ని షాప్ ల ముందు పడిపోయి రాత్రి నుండి ఆటోనగర్ సగభాగనికి కరెంటు అనేది లేకుండా పోయి స్థానికులు మరియు ఆటోనగర్ లో దుకాణాల యజమానులు చాలా ఇబ్బంది కి గురి అయి అట్టి విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి విధ్యుత్ అధికారులతో మాట్లాడి గంట లోపు సమస్యను పరిష్కరించారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఈ ఆటోనగర్ వాసులకి దుకాణ యజమానులకి అండగా వుంటా అని భరోసా ఇచ్చారు

# గడి బురుజుల భూముల కబ్జాలపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

## - ప్రజావాణిలో విఎల్టిలను రద్దు చేయాలని కోరిన అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

కోరుట్ల పట్టణంలోని చారిత్రక గడి బురుజులు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామ కంఠం, ఆబాదీ భూములపై అక్రమ కబ్జా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గడి బురుజుల పరిరక్షణ సమితి మరియు అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, గడి బురుజుల చుట్టుపక్కల ఉన్న ఖాళీ భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు భూ మాఫియా వ్యక్తులు నకిలీ దస్తావేజులు సృష్టించి, అనుమానాస్పద వీఎల్టీల ఆధారంగా ఆ భూములను వ్యక్తిగత ఆస్తులుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా తమరు వాటిని రద్దు చేయాలని కోరగా జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ కోరుట్ల కమీషనర్ కు గడి భూములు కబ్జాకు గురి కాకుండా చూడాలని ఆదేశించారు. ఈసందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ పేట భాస్కర్, ఎండి ముజాహిద్, చింత భూమేశ్వర్, ఎండి ముజీబుర్ రెహమాన్ లు మాట్లాడుతూ ఇంకా ఈ భూములను ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు, వివిధ పార్టీల నాయకులు కోరుట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గడి బురుజులు పట్టణ చరిత్రకు ప్రతీకలని, అవి కబ్జాకు గురైతే భవిష్యత్ తరాలకు అమూల్యమైన వారసత్వం కోల్పోయే ప్రమాదం ఉందని ఇది ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. .అలా కానీ పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.



# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 06**

వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు సోదరుడు బోళ్ల రామారావు హృదయ సంబంధ వ్యాధితో ఇటీవల మరణించడం జరిగింది. సోమవారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, రాష్ట్ర టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు,టీపీసీసీ మెంబర్ పుచ్చకాయల వీరభద్రం జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించినట్లు తెలిపారు. వారి కుటుంబాన్ని పరామర్శించి రామారావు చాలా సౌమ్యులని, వారి మరణం కుటుంబానికి ముఖ్యంగా గంగారావు కి సోదరుని మరణం తీరని లోటు అని, ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అఖిల భారత యాదవ మహాసభ అండగా ఉంటుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి గ్రామ సర్పంచ్ జువ్వాజి అశ్విని, నాగరాజు యాదవ్,సప్పిడి వెంకటేశ్వర్లు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు





# ప్రజా పంపిణీ వ్యవస్థలో సాంకేతికతకు పెద్ద పీఠ

## ఎంఫోర్స్మెంట్ డిటి: మాచన రఘునందన్

**నేషనలిస్ట్ వాయిస్**

**చండూరు మండలం ఏప్రిల్**



ప్రజా పంపిణీ వ్యవస్థ లో సాంకేతికత కు పెద్ద పీఠ ఉంటుందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం ఆయన పౌర సరఫరాల సంస్థ నాంపల్లి గిడ్డంగి నుంచి ఘట్టుప్పల చౌక దుకాణాలకు రవాణా అవుతున్న రేషన్ బియ్యం లారీని మార్గ మధ్యలో ఆపారు.గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జి పి ఎస్) సాంకేతికత తో లారీ అనుసంధానం ఉందా..లేదా అని పరిశీలించారు. ట్రక్ షీట్ లో స్టాక్ వివరాలను సరి పోల్చారు.జి పి ఎస్ లేకుండా రవాణా చేస్తే లారీ సీజ్ చేసి,గుత్తేదారు పై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని రఘునందన్ హెచ్చరించారు.

# ఫింఛన్ లు మంజూరు చేయాలి

**హుజూర్ నగర్: నేషనలిస్ట్ వాయిస్**

నూతన చేయూత సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తులు అర్హులైన వృద్ధులతో వితంతువులతో హుజూర్నగర్ మున్సిపాల్టీ కమిషనర్ గారికి దరఖాస్తు చేయించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మంచు ర్యాలీ ఏప్రిల్ 6 సోమరనాడు హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన అర్హులైన వృద్ధులు వితంతులతో మున్సిపాలిటీ కార్యాలయంలో హుజూర్నగర్ కమిషనర్ శ్రీనివాస్ గారికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు మల్సు ర్యాలీ కలిసి వృద్ధుల వితంతుల వికలాంగుల చేయూత ఆదా ఆసరా పింఛన్లు అనేక మార్లు మున్సిపాలిటీలు దరఖాస్తులు చేసుకున్న మంజూరు కాకపోవడంతో అనేక ఇబ్బందులు బాధలు పడుతున్నారని వివరించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రీన్ డే లో నూతన చేయూత సామాజిక పింఛన్దారులకు దరఖాస్తు చేయించారు ఈ సందర్భంగా మలుచురాలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అనేక పథకాలు ప్రవేశపెట్టి వా అభివృద్ధి పథంలో భాగస్వాములు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో దరఖాస్దారులు ఏమో వెంకన్న మొత్తం కనకయ్య పి ప్రభాకర్ రెడ్డి పుష్పలత శీను ఎలుక మాధవి వి సైదులు వెంకటేశ్వర్లు తదితరులు



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## నిరుపేదలకు అండగా పల్లెర్ల గ్రామ పంచాయతీ వాట్సాప్ గ్రూప్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 06**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబామైన గజవెల్లి చంద్రమౌళి మృతి చెందరూ.వారి కటుంబానికి అండగా నిలిచిన పల్లెర్ల గ్రామ పంచాయతీ వాట్సప్ గ్రూప్ సభ్యుల ద్వారా జమ చేసిన మొత్తం 18,500 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబోజు మచ్చగిరి,నర్సింహా,ఎండి రహీమ్,సాయిని వెంకటేశం, పురుషోత్తం అశోక్,లోడి రాజు,ఘర్షకోట నవీన్,లోడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# మండల కేంద్రంలోనే శిక్షణా తరగతులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రజా వాణిలో పిర్యాదు చేసిన "చుక్క లతశ్రీ"

## శిక్షణా తరగతులను బుగ్గారం తరలించండి

## డిపివో కు ఆదేశాలు జారీ చేసిన అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్

**బుగ్గారం / జగిత్యాల జిల్లా: నేషనలిస్ట్ వాయిస్**



జిల్లా ఉన్నతాధికారుల షెడ్యూల్ ఆదేశాలను భే ఖాతర్ చేస్తూ, బుగ్గారం వార్డ్ సభ్యుల, గ్రామ ప్రజల మనోభావాలు దెబ్బ తీసే విధంగా.... ఉద్దేశ్య పూర్వకంగా వార్డు సభ్యుల శిక్షణా తరగతులను బుగ్గారం మండల కేంద్రం నుండి శేఖల్ల రైతు వేదికకు మార్చిన "బుగ్గారం ఎంపిడివో" పై చట్ట పరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకొని బుగ్గారం మండల కేంద్రంలోనే నూతన "వార్డ్ సభ్యులకు శిక్షణా తరగతులు" నిర్వహింప జేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో బుగ్గారం గ్రామ 11వ వార్డ్ సభ్యురాలు చుక్క లతశ్రీ పిర్యాదు చేశారు.సానుకూలంగా స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ ను పిలుచుకొని బుగ్గారం మండల కేంద్రంలోనే వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అనుక్షణమే జిల్లా పంచాయతీ అధికారి బుగ్గారం ఎంపిడివో వాసవి కి ఫోన్ కాల్ చేసి బుగ్గారంలోనే శిక్షణా తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంతో పాటు పోచమ్మ ఫంక్షన్ హాల్ లో, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ శిక్షణా తరగతుల నిర్వహణ కోసం అన్ని రకాల వసతులు ఉన్నాయని చుక్క లతశ్రీ అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ కు సూచించారు.




# రవీంద్రభారతిలో ప్రతిధ్వనించిన గౌరవ క్షణం

## - "దళితరత్న" అవార్డుతో కోటపాటి రుక్మారావు కి ఘన సత్కారం

## - విద్యాభివృద్ధి,సామాజిక సేవకు గుర్తింపు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 06**




తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యాభివృద్ధి మరియు సమాజ సేవలో విశేష కృషి చేసి, దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న కోటపాటి రుక్మారావు కి ప్రతిష్టాత్మక "దళితరత్న అవార్డు" ప్రదానం చేయబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, సామాజిక చైతన్యం, యువతలో విలువల పెంపుదల వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారికి దళితరత్న అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కో కన్వీనర్ శ్రీ దొమ్మాటి సుదర్శన్ బాబు మాట్లాడుతూ, కోటపాటి రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి, హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, సామాజిక అవగాహన కార్యక్రమాలు, యువతకు మార్గనిర్దేశం వంటి పలు రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు గుర్తింపు పొందుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు.అవార్డు స్వీకరించిన అనంతరం రుక్మారావు మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను కలిగించిందని, భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం మరియు సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని, సమ సమాజ స్థాపన కోసం నా వంతుగా కృషి చేస్తానని, పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సామాజిక సేవకు అంకితం అవుతానని, విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జాయింట్ డైరెక్టర్ బి..శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస రావు, సూపర్నెంట్స్ అలీముద్దీన్, బాలసానిరెడ్డి, ఏ ఎస్ సి డి ఓ మోహన్, కళ్యాణ్, అల్లిబిల్లి మహేందర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, కరెన్సీ పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జెర్రిపోతుల పరుశురాం, పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. దళితరత్న అవార్డు అందుకోవడం పట్ల వివిధ వర్గాల నుండి రుక్మారావు కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

# ప్రోటోకాల్ ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలి

## వార్డ్ కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (ఆర్.కె)

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏవప్రిల్ 06**

కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన పార్టీ ప్రెస్ మీట్‌తో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ 18వ వార్డ్ కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (ఆర్.కె) సోమవారం సబ్ కలెక్టర్‌ను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజా సేవలకు కేటాయించిన మున్సిపల్ కార్యాలయాన్ని రాజకీయ కార్యకలాపాలకు వేదికగా ఉపయోగించడం గురించి అభ్యంతరం వ్యక్తం చేశారు. మార్చి 31, 2026న సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ విమర్శలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ పాటించకపోవడం బాధాకరమని తెలిపారు. మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యే ఫోటోలు మాత్రమే ఏర్పాటు చేసి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఫోటోలు లేకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్వహించే కార్యక్రమాల్లో నిష్పాక్షికతగా ఉండాల్సిన అవసరం ఉందని, అయితే ఇటువంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు ప్రజల్లో తప్పుడు సంకేతం తీసుకెళ్లే ప్రమాదం ఉందని ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని సబ్ కలెక్టర్‌ను కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు




# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్. ఏప్రిల్ 6. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడి గంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి దాదాపుగా (రూ. 7 లక్షల ) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కవ్వ గూడ గ్రామానికి చెందిన బి.యాదమ్మ కు రూ.12,000 కుక్కల శివయ్యకు రూ.13,000 డి.సుశీలకు రూ.60,000 బొర్ర.యాదమ్మకు రూ.56,000 వడ్ల. శ్రీనివాస్ చారి కీ రూ.18,000 కుక్కల.నాగేష్ రూ.6,000 కాటి. శమంత కు రూ.60,000పాలమాకుల గ్రామానికి చెందిన హైమది బేగం రూ.11,500కూడావత్ నేజి రూ.22,000పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన ఆనేగౌని రవీందర్ గౌడ్కు రూ.60,000బి .చంద్రశేఖర్ రూ.24,000 అల్లికోల్ తాండఎం దానోర్ బాబు రూ 13,500కే చన్యా నాయక్ రూ.60,000జూకల్ గ్రామానికి చెందిన కమ్మరి.కృష్ణ రూ.60,000.పెద్ద తుప్పరతాండ కు చెందిన కేతావత్ హిరియా 56,000 నర్మాడ తొంట.మమత రూ.36,500.నీరటి పార్వతమ్మ రూ.20,000. సుల్తాన్పల్లినీరటి చంద్రకళ రూ.57,000 రూపాయల చెక్కులు అందుకున్నారు .అనంతరం ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి పథకం ఒక వరం లాంటిది దీనిని ప్రతి ఒక్కరు వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరటి తన్వి రాజు ముదిరాజ్. అనగౌని శ్రీకాంత్ గౌడ్. సర్పంచులు దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్. ఎల్గని ప్రభాకర్ గౌడ్. కుక్కల ఇందిరమ్మ. కుక్కల బాలు ముదిరాజ్. మాజీ సర్పంచ్ దండు ఇస్త్రారి. దేవరకొండ రమేష్ యాదవ్. నీళ్ల శ్రీధర్ గౌడ్. చిలుక మర్రి మహేందర్ . సత్యానంద్. మల్లారెడ్డి. గణేష్ నాయక్. రవి నాయక్. రాము





గౌడ్. మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్06**

భువనగిరి పట్టణంలో భరోసా సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మరియు అడిషనల్ డీజీపీ (లా & ఆర్డర్) మహేష్ ఎం. భగవత్ ప్రారంభించారు, ఈ సందర్భంగా డీజీపీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పోలీస్ శాఖకు సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ వంటి సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో అధికారులు ముందుండాలని సూచించారు, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, తదుపరి, జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని కూడా డీజీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.











# గణేశ్వరం పాఠశాలలో ఏడవ తరగతి ఘనంగా వీడ్కోలు ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 06**

పాఠశాలలో పిల్లలందరూ కలిసి ఏడో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బి నాగేశ్వరావు హాజరై కేక్ కట్ చేశారు వారిని ఉద్దేశించి మీరు మునుముందు పై తరగతులకు వెళ్లి ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను పాటించి మంచి ప్రయోజక కావాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎస్.కె రఫిక్ పాషా ఉపాధ్యాయులు ఎల్ గోపాల్ రావు ఎన్ వెంకటేశ్వరావు ఏ విజయలక్ష్మి రిటైర్డ్ హెడ్మాస్టర్ విజయశ్రీ మేడం హాజరై వారి గురించి మంచి గ్రహించాలి చెడును వదిలిపెట్టాలి మీ పిల్లలందరి మీ తల్లిదండ్రులకి మంచి పేరు తేవాలని ఇక్కడ ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరినారు తదనంతరం పిల్లలకు స్వీట్లు పంచి పెట్టినారు ఈ కార్యక్రమానికి అంగన్వాడీ పిల్లలు అంగన్వాడి ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు ఏడో తరగతి వారు గుర్తుగా పాఠశాలకు జ్యోతిరావు పూలే చిత్రపటమును బహుకరించినారు గోపాల రావు మాట్లాడుతూ మీకు అవసరమేనా అన్ని సౌకర్యాలను ఉపాధ్యాయుని కల్పించాం పై తరగతికి పోయి మన ఊరికి మీ తల్లిదండ్రులకి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని చెప్పడం జరిగింది





# నూతన సబ్‌స్టేషన్ కొరకు స్థల పరిశీలన

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5**

తేదీ 6 4 2026 రోజున సిరిసిల్ల పట్టణంలో సుభాష్ నగర్ లో నూతనము గా విద్యుత్ సబ్ స్టేషన్ కొరకుచీఫ్ణజూ డైరెక్టర్ ప్రాజెక్టు మోహన్ రావు స్థల పరిశీలన చేసినారు. సిరిసిల్ల పట్టణంలో ఈ సబ్ స్టేషన్ నిర్మాణము వలన సిరిసిల్ల పట్టణ ప్రజలకు నిరంతరముగా విద్యుత్ సరఫరా చేయడానికి దోహదపడుతుందని డైరెక్టర్ తెలిపినారు. ఇట్టి సబ్ స్టేషన్ నిర్మాణమునకు రెండు నెలల్లో పూర్తి చేసి విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ బిక్షపతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు



# భూదాన్ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రైతులకు ఇచ్చిన భూమిలో ఇండ్ల నిర్మాణాలు చేయటం సరైంది కాదు

పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు భూమి అప్పగించాలి

విలేకర్ల సమావేశంలో బోధన్ రైతుల ఆవేదన

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 6:**

ఖమ్మం వెలుగుమట్ల భూధాన్ భూమిలో భూదాన్ బోర్డు వారు 31.7 ఎకరాల భూమిని 27 మంది నిరుపేద రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని, 1953 నుంచి 1960 మధ్యకాలంలో ఈ భూములను సాగు కోసం నిరుపేద రైతులకు ఆనాడు అప్పగించటం జరిగిందని బోధన్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూధన్ రైతులు వారి కుటుంబ సభ్యులు బందెల వెంకన్న, బందెల కృష్ణ, రెంటపల్లి మోతరయ్య, ఎస్ కే జానీ మియా లు మాట్లాడుతూ... బోధన్ బోర్డు వారు 1953 నుంచి 1960 సంవత్సర మధ్య కాలంలో పుట్టకోట, గొల్లగూడెం, గోపాలపురం తదితర గ్రామాలకు చెందిన 27 మంది నిరుపేదలకు సర్వే నెంబర్ 147, 148, 149 సర్వే నెంబర్లలో 31.7 ఎకరాల భూమిని దానంగా సాగు కోసం ఇచ్చారని తెలిపారు. శీలం మంగయ్యకు రెండు ఎకరాలు, షేక్ సైదులు కు ఎకరం 20 కుంటలు, హాబీ కి రెండు ఎకరాలు, రెడ్డి బోయిన రంగయ్యకు రెండు ఎకరాలు, బందెల లక్ష్మయ్యకు ఎకరం, షేక్ అక్బర్ సాబ్ కు రెండు ఎకరాలు, మద్దెల లచ్చయ్యకు ఎకరం, యలీజాల పున్నయ్యకు ఎకరం, మహమ్మద్ ఖాసిం కు ఎకరం 20 గుంటలు , దోమల అచ్చయ్యకు రెండు ఎకరాలు రెంటుపల్లి సుబ్బయ్యకు రెండెకరాలు, పల్నాటి చంద్రయ్యకు రెండు ఎకరాలు ఇలా 27 మందికి భూధాన్ బోర్డు వారు పంట సాగు చేసుకునేందుకు వ్యవసాయ రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని వెల్లడించారు. గత ఏడు సంవత్సరాల క్రితం కొందరు వ్యక్తులు తమపై దౌర్జన్యానికి దిగి మా భూములలో గుడిసెలు



వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకున్న తమను తమ కుటుంబ సభ్యులను కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగి కొట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం ఆ గుడిసెలను తొలగించి గుడిసెలు కోల్పోయిన వారికి అదే స్థలంలో ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి హక్కు కలిగిన రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా మా భూములను ఎలా ఇతరులకు కేటాయిస్తారని ప్రశ్నించారు.పహాని, పట్టాదారు పాసుపుస్తకాలు హక్కు కలిగి ఉన్న తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని వారు జోక్యం చేసుకొని భూములు కోల్పోయిన నిరుపేద రైతులమైన తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో దోమల నాగరాజు, పర్నాటి బుచ్చి రాములు, లకావత్ నాగేశ్వరరావు, దోమల రాము, గండికోట మనీ, కుర్ర రామ సైదులు, ఎస్కే జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 253 దరఖాస్తులు

స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 253 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 67, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి 64, హౌసింగ్ శాఖకు 46, జిల్లా పంచాయతీ అధికారికి 13, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 9, జిల్లా విద్యాధికారికి 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, నీటి పారుదల శాఖ, సెస్ సంస్థ, ఎస్డీసీ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వైద్యాధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు మూడు చొప్పున, జిల్లా అటవీశాఖ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లకు రెండు చొప్పున, చేనేత చేనేత శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిజిల్లా పౌర సంబంధాల అధికారి, ఈ డీ ఎం, ఆర్ అండ్ బీ అధికారి, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి, పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు



# సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో ఈట్ రైట్ వాకథాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి 'ఈట్ రైట్ వాకథాన్' నిర్వహించారు. పోషకాహారం పై రూపొందించిన పోస్టర్లతో ర్యాలీ తీశారు.




# నిర్మాణదారులు మన ఇసుక వాహనంతోనే దరఖాస్తు చేసుకోవాలి

మన ఇసుక వాహనం, వెబ్సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు

నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5**



నిర్మాణదారులు ఇసుక కోసం మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ద్వారా తమకు నచ్చిన ఇసుక రీచ్ నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని, దరఖాస్తు చేసుకోవడం చాలా సులభమని పేర్కొన్నారు. నిర్ణీత పత్రాలు జత చేస్తే ఇసుక పొందవచ్చని స్పష్టం చేశారు.జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించవచ్చని, ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు అయిందని వెల్లడించారు. ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తి పారదర్శకంగా ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రజలు నేరుగా ఆన్లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో కల్పించిందని, దీనివల్ల అక్రమ రవాణా నివారించబడుతుందని పేర్కొన్నారు. అలాగే మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 040- 23120421/8333923732 ఫోన్ నంబర్లు అందుబాటులో ఉన్నాయని, మెయిల్ ఐడీ helpdesk.tsmiv@cgg.gov.in సేవలు ఉన్నాయని తెలిపారు. ఇసుక బుక్ చేసుకునేటప్పుడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధ్రువపత్రం, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రం, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం (అప్లోడ్ చేసే డాక్యుమెంట్స్ 200 కేబీ లోపల ఉండాలని పీడీఎఫ్, జేపీజీ విధానంలో ఉండాలి) తెలిపారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఇసుక పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు నిచ్చారు.

# ఇన్నోవేషన్ పంచాయత్ ఆవిష్కర్తలకు టీజీఐసీ అండ

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 06**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతిభను వెలికితీయడం, స్థానిక ఆవిష్కర్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (౧+×జ) 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది, ఈ కార్యక్రమం ఏప్రిల్ 11, 2026 ఉదయం 10 గంటలకు నల్గొండలోని ఐటీ టవర్లో జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి, ఐఏఎస్ అధికారికంగా విడుదల చేశారు, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు చెందిన ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులను ఈ ప్రాంతీయ ఎడిషన్కు TGIC ఆహ్వానిస్తోంది, 'ఇన్నోవేషన్ పంచాయత్' ఆవిష్కర్తలకు అవసరమైన మార్గదర్శకత్వం మరియు వనరులను దగ్గర చేసేందుకు రూపొందించిన ప్రత్యేక వేదిక, ఇందులో పాల్గొనే వారికి రాష్ట్రంలోని నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం ఉంటుంది, ఆలోచన ధ్రువీకరణ (Idea Validation), నమూనా అభివృద్ధి (Prototype Development), వ్యాపార విస్తరణ (Scaling) వంటి అంశాలపై అక్కడికక్కడే సలహాలు అందించబడతాయి. అలాగే ప్రభుత్వ పథకాలు, ఇంక్యుబేషన్ సపోర్ట్ పొందేందుకు అవసరమైన కనెక్షన్లు కూడా కల్పించబడతాయి, రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలకు సమాన అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది, సమగ్ర ఆవిష్కరణ వాతావరణాన్ని నిర్మించడంలో ఇది కీలక అడుగుగా నిలుస్తుంది, కాబట్టి, ఈ జిల్లాల నుంచి వచ్చిన ఆసక్తిగల అభ్యర్థులు తప్పకుండా పాల్గొనాలని అధికారులు సూచిస్తున్నారు. పాల్గొనదలిచిన వారు క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవచ్చు, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ గురించి, తెలంగాణ ప్రభుత్వం యొక్క ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 2017లో స్థాపించబడిన తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోంది, స్టార్టప్లు, ఆవిష్కర్తలు మరియు పారిశ్రామికవేత్తలకు మద్దతు అందిస్తూ సమగ్ర ఆవిష్కరణ పర్యావరణాన్ని అభివృద్ధి చేయడమే దీని లక్ష్యం.



# విద్యార్థినిలు వేధింపులపై నిర్భయంగా సంప్రదించండి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5**

మహిళలను వేధిస్తున్న పోకిరీలపై మార్చ్ నెలలో 03 కేసులు ,04 పెట్టి కేసులు నమోదు.విద్యాసంస్థల్లో ఇవ్‌టీజింగ్,పోక్సో,ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాలు. మహిళల,విద్యార్థినుల భద్రతను కాపాడేందుకు జిల్లాలో షీ టీమ్ బృందం నిరంతరం చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని మహిళలకు,విద్యార్థినులకు సూచించారు.మార్చ్ నెలలో షీ టీమ్‌కు అందిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటూ 03 ఫ్×=లు,04 పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.మహిళలను,విద్యార్థినులను వేధిస్తున్న వ్యక్తులను గుర్తించి,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. మహిళలు, విద్యార్థినులు ఎక్కడైనా వేధింపులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు,బస్టాండ్ లు ,విద్యాసంస్థలు,ఉద్యోగ ప్రదేశాల్లో ఎవరైనా అవహేళనగా మాట్లాడినా, వెంబడించినా వెంటనే షీ టీమ్‌కు నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయలని,ప్రతి ఫిర్యాదు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.షీ టీమ్ బృందం జిల్లాలో ఉన్న విద్యాసంస్థలు , ప్రజా ప్రదేశాల్లో ర్యాగింగ్,ఇవ్‌టీజింగ్,పోక్సో, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారని,ముఖ్యంగా విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం ఉండాలని సూచించారు.




# ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా బీజేపీ

కార్యకర్తల నిస్వార్థ త్యాగమే పార్టీ బలగం

శ్యామా ప్రసాద్ ముఖర్జీ, వాజ్‌పేయి ఆశయాలే స్ఫూర్తి

బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం జిల్లాలో వైభవంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 6.**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. పార్టీ ఆవిర్భవించిన చారిత్రాత్మక దినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, వ2క్కలంక సుబ్రహ్మణ్యం, మండడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, నకరికంటి వీరభద్రం, లక్ష్మీనారాయణ, రవి గౌడ్, వీరభద్ర ప్రసాద్, ఆర్ వి ఎస్ యాదవ్, దార్ల మల్లేశ్వరి, మణి, వెంకటనారాయణ, రుద్రగాని మాధవ్ తదితరులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంతో పాటు నగరంలోని రోటరీ నగర్, ఖానాపురం, గట్టయ్య సెంటర్, రాపర్తి నగర్, కాల్వొడ్డు మరియు కొనిజర్ల మండలం అనంతారం గ్రామాలలో కూడా పార్టీ జెండాను ఎగురవేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోట్లాది మంది కార్యకర్తల నిస్వార్థ త్యాగం మరియు అంకితభావం వల్లే బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని కొనియాడారు. సామాన్య కార్యకర్తలే బలగంగా, దేశహితమే పరమావధిగా ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం నేడు ప్రపంచ రాజకీయ యవనికపై అగ్రస్థానానికి చేరుకుందని రాంచందర్ రావు గుర్తు చేశారు. నాడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వేసిన పటిష్ట పునాదులపై నేడు పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందని వారు పేర్కొన్నారు. కేవలం ఎన్నికల విజయం కోసమే కాకుండా సామాజిక మార్పు కోసం, అంత్యోదయ సిద్ధాంతంతో పేదల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని, సామాన్య కార్యకర్తలకు సైతం ఉన్నత పదవులు అందిస్తూ ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేస్తోందని వివరించారు. తెలంగాణలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త ప్రజల గొంతుకగా మారి పోరాడాలని నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో బీజేపీ కార్యకర్తలు ముందుండాలని, సామాన్యులకు భరోసా కల్పించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం నేడు స్వయం సమృద్ధమైన, దృఢమైన దేశంగా మారుతోందని, 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా భాగస్వామి కావాలని దిశానిర్దేశం చేశారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తెలంగాణ రాష్ట్రం ఈ ప్రయాణంలో కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు.





# జాతీయస్థాయి ప్రేరణ కు ఎంపికైన నైన్ పాక పాఠశాల విద్యార్థి

**చిట్యాల ఏప్రిల్ 6 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలం లోని నైన్ పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన మేకల తనుశ్రీ జాతీయస్థాయి ప్రేరణకు ఎంపికైనది అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.ఊర్మిళ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగిన ప్రేరణ పోటీలలో తనుశ్రీ వ్యాసరచన, సెమినార్ విభాగాలలో పాల్గొని మొదటి స్థానం సాధించింది.జూన్ 7 నుండి జూన్ 13వ తేదీ వరకు గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణలో పాల్గొంటుంది అని ఈ సందర్భంగా తనుశ్రీని మరియు గైడ్ టీచర్ గా వ్యవహరించిన ప్రవీణ్ కుమార్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత ,పల్లవి ,రఘు, రాజయ్య, ప్రసాద్, నాగరాజు ,విజయవర్ధన్ రెడ్డి ,కోటేశ్వరరావు, రఘునాథ్ ,శ్రీనివాస్, మరియు ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు



# బిజెపి సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ లోని టవర్ సర్కిల్ లో 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు.కరీంనగర్ సెంట్రల్ జోన్ లోని బిజెపి రాష్ట్ర, జిల్లా జోన్ నాయకులు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు , బిజెపి కుటుంబ సభ్యులందరికీ భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. 1980 ఏప్రిల్ 06 తేదీన అటల్ బీహార్ వాజ్ పాయ్ నేతృత్వంలో ఏర్పడిన బిజెపి దేశభక్తి, జాతీయవాదము, ఏకాత్మత మానవతావాదము , అంత్యోదయ మార్గంలో ప్రయాణిస్తుందన్నారు.. దేశభక్తి, జాతీయభావము కలిగిన కార్యకర్తలు బిజెపిలోనే ఉంటారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు రాజకీయ విలువలతో పాటు, సామాజిక స్పృహ సేవా తత్పరత కలిగి , పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, కే పీ చంద్ర, గొట్టేముక్కుల ఉమారాణి ,తాటి ప్రభావతి, జిల్లా కోశాధికారి వైద రామానుజం నాయకులు లడ్డు ముందడ, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.




# భారతీయ జనతా పార్టీ దేశంలోనే ఆదర్శమైన పార్టీ

భారతదేశంలో ఆదర్శాలకు సంస్కృతికి సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ బిజెపి అని చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు భారతీయ జనతా పార్టీ జన సంఘ్ జనతా పార్టీ నుండి 1980 ఏప్రిల్ 6వ తేదీన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వాని జంటగా నేతృత్వంలో ఆవిర్భంచి నేటికీ 46 సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండాను చిట్యాల మండల కేంద్రంలో గల బీజేపీ కార్యాలయంలో బిజెపి జెండా ఎగురవేశారు అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వాలు గలఅతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించిందని 2 పార్లమెంటు సీట్లతోనే ప్రారంభమై వరుసగా మూడోసారి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అధికారంలో ఉండి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దని 500 సంవత్సరాల క్రితం నెరవేరని అనేకమైనటువంటి సమస్యలను పరిష్కరిస్తూ దేశభక్తిని ప్రతి పౌరునికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని దేశం కోసం ధర్మం కోసం దేశ ప్రజల శ్రేయస్ కోసం బిజెపి పనిచేస్తుందని ప్రతి ఒక్కరు కూడా భారతీయ జనతా పార్టీనీ ఆదరించాలని వెంకటేష్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు గజానాల రవీందర్ ఓదెల శ్రీహరి సాదా సదానందం గుర్రపు రవి రాయిని శ్రీనివాస్ చింతల రాజేందర్ కేంసారపు ప్రభాకర్ పల్లాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# గుండ్లపల్లి స్టేజ్ వద్ద బిజెపి జెండా గద్దే ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

## - సిద్ధాంతమే బీజేపీ స్ట్రెంత్... క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి






**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద సోమవారం రోజున బిజెపి జెండా గద్దే ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను కేంద్రమంత్రి బండి సంజయ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎంచుకున్న సిద్ధాంతం, భావాజాలం తో నే ఈ స్థాయికి వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని , క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి అన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని , వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరుగు లేని శక్తిగా అవతరించిందన్నారు. బీజేపీ పార్టీ అంత్యోదయ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు. పార్టీ సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆకాంక్షించినట్టు అర్హులైన పేద వారందరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలాగే నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదం బిజెపి విధానమన్నారు. దేశ ప్రజలాంత బిజెపి పై ఎనలేని విశ్వాసం తో ఉన్నారని, అందుకే వరుసగా మూడుసార్లు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు.,. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లడానికి కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కరివేద మైహిపాల్ రెడ్డి , పుల్లెల పవన్ కుమార్ ,సొల్లు అజయ్ వర్మ ,ముత్యాల జగన్ రెడ్డి ,సోమరాజు రెడ్డి ,పకిడి మహేందర్, పుల్లెల రాము, బొమ్మిడి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గన్నేరువరం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ పార్టీ జెండాను ఎగరవేశారు.

# మంచుకొండలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 06**

ఖమ్మం నియోజకవర్గం...రఘునాథపాలెం మండలం.. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం మార్కఫేడ్ వారి సౌజన్యంతో మంచుకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పర్సనల్ ఇంచార్జ్ ఉషశ్రీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ గ్రామ సర్పంచ్ శంకర్ నాయక్ ఖమ్మం మార్కెట్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ ఎఓ ఉమామహేశ్వర రెడ్డి మండల కన్వీనర్ దీప్లా నాయక్ సొసైటీ సెక్రటరీ ఇప్ప శ్రీనివాసరావు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు









# చిట్యాల ఎస్సై నీ కలిసి సన్మానించిన మండల కళాకారులు

**చిట్యాల ఏప్రిల్ 6 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలం లోని కళాకారులు ఎస్సై పోచంపల్లి సతీష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు తదనంతరం ఎస్సై పోచంపల్లి సతీష్ కళాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజం కోసం పాటు పాడే వారే కళాకారులు కనుక మీ పాటలు కవితలు సమాజాన్ని చైతన్యం చేసే విధంగా వుండాలని నేడు యువత డ్రగ్స్ అలవాటు పడుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారికి అవగాహన కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు మీ ఆటపాట వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, సామాజిక చైతన్య గీతాలు ప్రజలకు అందించాలని కోరారు ఈకార్యక్రమంలో వర్ధమాన గేయ రచయిత దాసారపు నరేష్, గాయకుడు పుల్ల ప్రతాప్, నటులు గాయకులు జన్నె యుగేందర్ తదితరులు పాల్గొన్నారు




# భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో కాంట్రాక్టర్ల మధ్య విభేదాలు

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 06, పినపాక ప్రతినిధి.**

టెండర్ వివాదం మణుగూరు, ఏప్రిల్ 5న బీటీపీఎస్‌లో టెండర్ వివాదం రోజురోజుకూ ముదురుతోంది. కాంట్రాక్టర్ల మధ్య విభేదాలు బీటీపీఎస్ కాంట్రాక్టర్ల మధ్య విభేదాలు ఉన్నతాధికారులకు పరస్పర ఫిర్యాదులు చేస్తున్నాయి. పోటీతత్వానికి సై అంటున్న బడా కంపెనీల నిర్వాహకులు టెండర్ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని, అనధికారి టెండర్లు వేసిన ఇతర కంపెనీల నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. నిబంధనల ఉల్లంఘన టెండర్ వేయగా కేవలం మూడు నాలుగు నెలలు అనుభవం ఉన్న వారికి నిబంధనలు పాటించకుండా పనులు ఎలా అప్పగించారనే ఆరోపణలు ఉన్నాయి.



# సిఎస్ఐ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ / భద్రాచలం**

భద్రాచలం స్థానిక సీఎస్ఐ చర్చిలో ఈరోజు ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు భక్తులు తెల్లవారుజామున 4 గంటలకు చర్చికి కుటుంబ సమేతంగా అందరూ ఆరాధనకు వచ్చారు ఈ సందర్భంగా కేటీ విజయకుమార్ పాస్టర్ ఫాస్ట్ రేట్ చైర్మన్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏసుప్రభు మరణాన్ని జయించి తిరిగి లేవడం ఆయనలో ఉన్న దైవ శక్తికి నిదర్శనం ఆయనను విశ్వసించిన ప్రతి ఒక్కరికి మరణానంతరం ప్రతి ఒక్కరికి జీవితం ఉంటుందని గొప్ప నిరీక్షణలో ఈస్టర్ కల్పిస్తుంది జీవితంలో ఎలాంటి కష్టాలు నష్టాలు ఎదురైనా మరణం చివరి మెట్టు కాదని ఆ తరువాత పునరుజ్జీవం ఉంటుందని నమ్మకాన్ని ఈ పండగ బోధిస్తుంది అని దైవ సందేశం చేసినారు తెల్లవారుజామున చర్చికి వచ్చినా భక్తులందరికీ కమిటీ వారు అల్పాహారం అందజేసినారు ఈ కార్యక్రమంలో సహాయ గురువులు రతన్ రాజ్ స్వరూప పాస్టర్లు మరియు సెక్రటరీ రితీష్ రెడ్డి ట్రెజరర్ ప్రసాద్ జోసఫ్ రాజు మధు హరిత బిందు మరియు కోయర్ బృందశీ తదితరులు పాల్గొన్నారు



# ఆకలితో బాధపడుతున్న వారికి భోజనం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

## అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కౌకుట్ల మమత కృష్ణారెడ్డి, ఎద్దు నగేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు


## టిఆర్పిఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని

**హైదరాబాద్: నేషనలిస్ట్ వాయిస్**



సమాజంలో ఆకలితో బాధపడుతూ ఉన్నవారికి భోజనం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని అన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే సమాజ సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిరంతరంగ ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం 18వ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన వారు సుమారు 100 మందికి పైగా అన్నదానం చేయబడింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంతో పాటు సమాజ సేవలో భాగంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 18 విడతలుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. 18 విడత నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కీసర రైతు సహకార సంఘం మాజీ అధ్యక్షులు నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కౌకుట్ల మమతా కృష్ణారెడ్డి, తూముకుంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్ సహకరించాలని వారికి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, సమాజంలో ఉన్న దాతలు, సేవా భావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. అవసరమైన వారికి ఆహారం అందించడం ద్వారా మానవతా విలువలను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి సభ్యులు ఇంద్రపాల సత్యనారాయణ,





దావత్ అరుణ్ కుమార్, అంబాల విష్ణు, చిక్కుడు నర్సింహా, అంబాల మల్లేష్ స్వచ్ఛంద సేవకులు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళా కౌన్సిలర్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



### అన్వర్ అసభ్య ప్రవర్తన పై చర్యలు తీసుకోవాలి

### సమాజం సిగ్గుపడేలా అన్వర్ ప్రవర్తన

### దాడి పై ఫిర్యాదు చేస్తాం

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్**


వైరా మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయ పై దాడి చేసిన అన్వర్ ను కఠినంగా శిక్షించి మరోసారి మహిళల వైపు కన్నెత్తి చూడకుండా అసభ్య ప్రవర్తన ప్రవర్తించకుండా చర్యలు తీసుకోవాలని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు .సోమవారం కౌన్సిలర్ ముళ్లపాటి విజయ ను డాక్టర్ కాపా చంద్రకళ మహిళా కౌన్సిలర్లు వేముల శ్రావణి, చింత నిప్పు సులోచన ,ఉండ్రు వరలక్ష్మి తో కలిసి మాట్లాడుతూ వార్డులో అమృత్ పథకం కింద త్రాగునీటి సరఫరా కోసం అభివృద్ధి పని లో భాగంగా పైపులై నిర్మాణం జరుగుతుంటే నిర్మాణ పనుల వద్దకు పర్యవేక్షణకు వెళ్ళిన కౌన్సిలర్ విజయ పై అసభ్యంగా ప్రవర్తించిన అన్వర్ ఒక మహిళా అని చూడకుండా అసభ్యంగా సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన తీరు అక్కడున్న ప్రజలు ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించారు, అభివృద్ధి పనులను అడ్డుకోవడమే కాకుండా మహిళపై దాడి చేసి కాలు ప్యాక్చర్ కి కారణమైన వ్యక్తిపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పెద్దపిట చేస్తుంటే అలాంటి మహిళలను గౌరవించాల్సింది పోయి మహిళలపై దాడులకు పాల్పడుతూ అసభ్య ప్రవర్తన చేయడం సిగ్గుచేటని అన్నారు అతనిపై 6 తమ్ముళ్లు (అంతా మగవారే) అతనితో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన పాతూరు గ్రామ ప్రజలు

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 06, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లపల్లి మండలం పాతూరు గ్రామపంచాయతీకి చెందిన ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కోరారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొగ్గెల సుజాత, గొగ్గెల నందిని మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దండేపల్లిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

### ఓటమికి కుంగని ధీరత్వం గెలుపుకు పొంగని పార్టీ బీజేపీ

### బీజేపీ మండల ప్రధానకార్యదర్శి పత్తిపాక సంతోష్

**దండేపల్లి ఏప్రిల్ -06(నేషనలిస్ట్ వాయిస్ )**

భారతీయ జనతా పార్టీ (దీజీపీ) 47వ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకొని సోమవారం దండేపల్లి మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా పార్టీ మండల ప్రధానకార్యదర్శి పత్తిపాక సంతోష్ మాట్లాడుతూ ఇద్దరి తో మొదలైన ప్రయాణం నేడు కోట్ల మందికి చేరువైన విజయ ప్రస్థానం జాతీయ వాదమే మా పార్టీకీ పునాది ఓటమికి కుంగని ధీరత్వం గెలుపుకు పొంగని నాయకత్వం లక్ష్యం తో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి నావ భారత నిర్మాణ కలను సహకారం చేస్తున్న పార్టీ బీజేపీ అని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 6న జరుపుకుంటారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ నేతృత్వంలో 1980 ఏప్రిల్ 6న ఈ పార్టీ స్థాపించబడింది. 2026 ఏప్రిల్ 6 నాటికి బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నామని (భారతీయ జనసంఘ్ నుండి రూపాంతరం).చెందిన పార్టీ అటల్ బిహారీ వాజ్‌పేయి (తొలి అధ్యక్షుడు), లాల్ కృష్ణ అద్వానీ.ల ఆశయాలతో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ముందుకు సాగాలని జాతీయవాదం, సేవాభావం,తో గెపులు ను సాధించాలన్నారు ఈకార్యక్రమం మాజీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య ఉపాధ్యక్షుడు వనపర్తి రాకేష్ కొత్త మామిడిపల్లి మాజీ ఉపసర్పంచ్ నలిమేళా మహేష్ అక్కల రామలింగూ గురువయ్య, సోయం కిషన్ హరీష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# నేడు పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి పరీక్షలు

**జనగామ జిల్లా,ఏప్రిల్6(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో నేడు మంగళవారం రోజున పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9గంటల నుంచి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అని, అవసరం ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారికి హైదరాబాదులో ఆపరేషన్ ఉచితంగా నిర్వహించబడుతుందని, పేషంట్లను ఉచితంగా బస్సులో తీసుకెళ్లి, ఆపరేషన్ చేయించి తీసుకురావడం జరుగుతుందని, ఉచితంగా మందులతో పాటు భోజన వసతి సౌకర్యము కల్పించబడుతుందని, ఈ ఉచిత కంటి పరీక్షలు చేయించుకునే అవకాశం వినియోగించుకునే వారు తమ వెంట ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని రావాలని పేర్కొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

ప్రైవేట్ పాఠశాల ల కంటే ప్రభుత్వ పాఠశాల లే విద్యార్థులకు మేలు అని, ప్రభుత్వ పాఠశాలలో ఉండే ప్రావీణ్యత కలిగిన అధ్యాపక బృందం ప్రైవేట్ పాఠశాలలో ఉండదని, అలాగే ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వసతులు, విద్యా సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉంటాయని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్య విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారమైనదని, ఖర్చుతో కూడుకున్నదని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితంగా విద్యార్థులకు విద్య అందుబాటులో ఉంటుందని నెమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రం, సి ఆర్ పి అచ్చా రావులన్నారు. సోమవారం నాడు నెమలి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయ బృందం, మెయిన్ స్కూల్ అధ్యాపకులు విద్యార్థులను పాఠశాలల్లో చేర్చుకునే ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.





# దుర్గప్రసాద్ ఆధ్వర్యంలో సీఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**దండేపల్లి ఏప్రిల్ -06(నేషనలిస్ట్ వాయిస్ )**

పీపుల్స్ మార్చ్ మూడు సంవత్సరల ముగింపు సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వస్తున్నా సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి పిలుపు అందుకొని దండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు ఆకుల దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని తాళ్లపేట్ నుండి రెండు బస్సు ల్లో భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఈ సందర్భంగా దుర్గప్రసాద్ మాట్లాడుతూ మండలం లోనే కాదు మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పిలుపునిస్తే పిల్లజల్లలతో సహ అందరూ ముందుంటారని ఉమ్మడి జిల్లాలో ప్రేమ్ సాగర్ రావు లేకుంటే కాంగ్రెస్ పార్టీ చౌకిలా పడేదాని గుర్తు చేశారు







# బిజెపిలో చేరిన వెల్గటూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ

**వెల్గటూర్ ఏప్రిల్ 6(నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మామిడిపల్లి విజయ ప్రసాద్ సోమవారం కాంగ్రెస్ పార్టీని వీడి, బిజెపి పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబారిపేటలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మామిడిపల్లి ప్రసాద్ సుమారుగా 100 మంది తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి పెట్టుబడిదారుల గుత్తాధిపత్యంలో కొనసాగుతుందే తప్ప పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. 46 ఏళ్ల క్రితం కేవలం రెండు పార్లమెంటు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు మూడు దఫాలుగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టడం హర్షనీయమని, గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని, నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితుడనై బిజెపి పార్టీలో చేరానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారం చేపట్టేది బిజెపి పార్టీయేనని మామిడిపల్లి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రావు హన్మంతరావు, నాయకులు తిరుమల ప్రమోద్ గౌడ్, మంచికట్ల రవి, గోపినవేని గంగాచలం యాదవ్, మామిడిపల్లి రమేష్, ముచ్చర్ల రాజు, ఎర్రోజు శ్రీనివాస్, మామిడిపల్లి మధుకర్, మెడపట్ల శిరీష్, మామిడిపల్లి సత్తయ్య, ఆరేల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్, నేషనలిస్ట్ వాయిస్**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పూసాల రోడ్డులో గల బిజెపి కార్యాలయం లో జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ, పంతొమ్మిది వందల ఎనభై ఏప్రిల్ ఆరవ తేదీన ఆవిర్భవించిన బిజెపి పార్టీ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా రూపొందినన్నారు. అలాగే భారతదేశ అభివృద్ధిలో బిజెపి పార్టీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రాబోవు కాలంలో పెద్దపెల్లి జిల్లాలో అన్ని శాసనసభ స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుందన్నారు. అదే దిశగా బిజెపి నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**వెల్గటూర్ ఏప్రిల్6 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో ఇటీవల రేబిస్ వ్యాధితో ఎనిమిదేళ్ల బాలుడు మణి తేజ మరణించగా బాలుడి కుటుంబాన్ని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం కోటిలింగాల గ్రామంలో పరామర్శించారు.బాలుడి మృతి విషాదకరమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, సర్పంచ్ కుస లక్ష్మణ్, ఉప సర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు,మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రావు,రాయకోటి, మంచికట్ల శ్రీను,సాయి,రాజు,సతీష్,రఘు,మహేష్,అజయ్,అశోక్,రాజయ్య, సందీప్, ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడిలలో సౌకర్యాలు మెరుగుపడటానికి కృషి చేస్తా

## - కార్పొరేటర్ కొత్వాల విమలా దేవి

## - పాత పాల్వంచ గడియకట్టలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 06.**

పాల్వంచ అంగన్వాడిలలో సౌకర్యాలు మెరుగుపడటానికి కృషి చేస్తానని పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. సోమవారం పాత పాల్వంచ 46 వ డివిజన్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని విమలాదేవి పరిశీలించారు. బడికి సంసిద్దత కార్యక్రమం చేపట్టి, పిల్లలతో, తల్లితండ్రులతో మాట్లాడారు. పిల్లల ఎత్తు, బరువు తూకాలను చూసారు. బాలామృతం, కోడి గుడ్డు, పల్లీ చిక్కీస్ పంపిణీ చేశారు. కేంద్రం నిర్వహణ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా విమలా దేవి మాట్లాడుతూ అంగన్వాడీల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నిర్వాహకులు జి. పద్మ, పి. నాగమణి, పి. రాజ్యలక్ష్మి, ఆర్. పి యాటా అరుణ, వార్డు ఆఫీసర్ దామెర్ల నరేష్, ఆయా నాగలక్ష్మి, కాలనీవాసులు మసనం శరత్, బూసి శ్రీను, గడదాసు నాగలక్ష్మి, దాడి కృష్ణవేణి, డి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# రంగాపూర్ కల్వారి టెంపుల్ లో ఘనంగా ఈస్టర్ సంబరాలు మృత్యుంజయుడైన క్రీస్తును కొనియాడిన భక్తులు

**హుజూరాబాద్ ఏప్రిల్ 06 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామ పరిధిలోని కల్వారి టెంపుల్ లో ఈస్టర్ పునరుత్థాన పండుగ వేడుకలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. స్థానిక సంఘ కాపరి పాస్టర్ నెల్సన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు నియోజకవర్గంలోని క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.కార్యక్రమ విశేషాలు: సభాధ్యక్షత: ఈ కార్యక్రమాన్ని బండ రమేష్ సభాధ్యక్షులుగా వ్యవహరించి చక్కగా నడిపించారు. ఉదయం నుండే భక్తులు నూతన వస్త్రాలు ధరించి ఆలయానికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ముఖ్య అతిథులు:ఈ వేడుకలకు హోసన్నా మినిస్ట్రీస్ నుండి రెవ. డి రవీందర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ల శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సాక్ష్యము ఆరాధన: డాక్టర్ శేఖర్ తన జీవితంలో యేసయ్య చేసిన అద్భుతాలను కన్నీటితో సాక్ష్యమివ్వగా, సంఘ సభ్యులు భక్తిపారవశ్యంతో దేవునిని మహిమపరిచారు. అనంతరం రెవ. రవీందర్ తమ స్తుతి ఆరాధన మరియు కన్నీటి పాటలతో భక్తులను ఉత్సాహపరిచి, దైవ సందేశాన్ని అందించారు.

**ప్రత్యేక వేడుకలు:**

ఈ సందర్భంగా సంఘ సభ్యులు బొడ్డు మొగిలి - పూల దంపతులు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను పాస్టర్ నెల్సన్ - సుదిన దంపతులు మరియు అతిథులు కలిసి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. గుడ్ ఫ్రైడే నుండి ఈస్టర్ వరకు 40 రోజుల పాటు ఉపవాసం ఉన్న భక్తుల కోసం బండ రమేష్ - మాధవి దంపతులు ఘనమైన ప్రేమ విందును ఏర్పాటు చేశారు.

**సన్మాన కార్యక్రమం:**

ఉత్తమ సేవా కార్యక్రమాలు అందిస్తున్న పాస్టర్ నెల్సన్ - సుదిన దంపతులతో పాటు, అతిథులను, కార్యక్రమ స్పాన్సర్లను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే ఉండి 40 రోజులు కఠిన ఉపవాసం ఉన్న బొడ్డు కిరణ్ తేజ్ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. అనంతరం దైవజనులు భక్తులందరికీ ప్రత్యేక ప్రార్థనలు చేసి, దేవుని





ఆశీర్వాదాలను అందజేయడంతో ఈస్టర్ వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో కల్వారి టెంపుల్ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బైక్ ర్యాలీ, జెండావిష్కరణ

**తొర్రూరు ఏప్రిల్ 06(నేషనలిస్ట్ వాయిస్ )**

భారతీయ జనతాపార్టీ ( బీజేపీ)47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తొర్రూరు రూరల్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో బీజేపీ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక శివాజీ చౌక్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బీజేపీ జెండావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీజేపీజెండాఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల,నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై,ఏకాత్మతా మానవతావాదం,అంత్యోదయ సిద్ధాంతాలు ఆలంబనగా, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష,అంకిత భావానికి, ప్రతిరూపమై, దేశాభివృద్ధి మంత్రంలో నిరంతరం నిమగ్నమై నేడు ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ కార్యకర్తలుగా అందరికీ గర్వ కారణం అని,నవ భారత నిర్మాణం లో ప్రతీ ఒక్కరూ విధిగా భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. వాజ్ పాయ్, అద్వానీ ల చేతిలో పురుడోసుకున్న బీజేపీ నేడు నరేంద్ర మోడీ,అమిత్ షా ల సమర్థవంతమైన నాయకత్వం లో ధేశంలో మూడోసారి అధికారంలో కొనసాగుతూ ఇరవై రెండు రాష్ట్రాల్లో బీజేపీ తన మిత్ర పక్షాలతో అధికారంలో కొనసాగుతూ రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సర్వ శక్తులు ఒడ్డి కృషి చేస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్,కార్యక్రమ కన్వనర్ ఊర కేశవ్, వార్డు మెంబర్స్ గంధం యాకమ్మ,పురాణపు బూబా మహేష్,సిరిపాటి స్వామి, కడెం పాండు, కిన్నెర రాజ్ కుమార్,సిరిపాటి మహేష్,ఆకాశ్, గురుస్వామి, భద్రయ్య,లాలయ్య, సైదులు ప్రభాకర్, యాదమ్మ,సాయి గణేష్,వెంకన్న మహేందర్, గట్టు సుమలత, కిన్నెర నాగేష్, కిన్నెర శ్రీనివాస్.,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ న్యాయసేవ ప్రజా చైతన్య సమితి (టి జి ఎన్ ఎస్ పి సి ఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పుచ్చుల నాగేష్ నియామకం

**ఆర్మూర్ ఎప్రిల్ 06నేషనలిస్ట్ వాయిస్**



సమాచార హక్కు చట్టం-2005 ఆర్ టి ఐ పై ప్రజల్లో చైతన్యం కల్పించి, పారదర్శకమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో పనిచేస్తున్న తెలంగాణ న్యాయసేవ ప్రజా చైతన్య సమితి (టి జి ఎన్ ఎస్ పి సి ఎస్) తన రాష్ట్ర స్థాయి కార్యవర్గాన్ని విస్తరించింది. ఈ మేరకు రాష్ట్ర కమిటీ సూచనలతో పలు కీలక నియామకాలను చేపట్టింది.

**నియామక వివరాలు:**

సంస్థ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు చాపల కిరణ్ కుమార్ ఆమోదంతో, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సిటీ, జాక్రాన్ పల్లి మండలం, లక్మాపూర్ గ్రామానికి చెందిన పుచ్చుల నాగేష్ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి నహిమోదిన్ ఉత్తర్వులు జారీ చేశారు.

**బాధ్యతలు మరియు ఆకాంక్ష:**

ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం మాట్లాడుతూ.. పుచ్చుల నాగేష్ తన అంకితభావం, నిబద్ధతతో సంస్థ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా:సమితి యొక్క ఆశయాలను, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.సమాచార హక్కు చట్టం-2005 పై ప్రతి పౌరుడికి అవగాహన కల్పించి, చట్టాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి. అవినీతి రహిత పాలన కోసం ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. పుచ్చుల నాగేష్ నియామకం పట్ల న్యాయసేవ ప్రజా చైతన్య సమితి హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ఘనంగా స్వాగతం పలికింది.

# ఆదివాసీ పూజరులకు మోకాసిలకు ప్రభుత్వ వేతనం చెల్లించాలి

**దండేపల్లి ఏప్రిల్ -06(నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లాలో సోమవారం నిర్వహించిన ఆదివాసీ పర్ధన్ పురోహిత్ ఉద్యోగుల ఆత్మీయ సన్మాన సభలో రాష్ట్ర అధ్యక్షులు గేడాం తులసిరామ్ ప్రధాన కార్యదర్శి అడ వెంకటేష్ గౌరవ అధ్యక్షుడు కుర్సింగ జంగు అలాగే ఆదివాసీ ప్రధాన్ పురోహిత సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడావి శంకర్ మరియు జాయింట్ సెక్రటరీ ఆత్రం ప్రహ్లాద్ ఉప-అధ్యక్షుడు కే శ్రీనివాస్ పాల్గొని ఆదివాసీ పర్ధన్ పురోహిత్ జాతి జీవనం పై చర్చలు నిర్వహించి సభ్యులు మాట్లాడుతూ... మజీద్ లలో పనిచేసే మౌలాలకు, గుళ్ళలో పనిచేసే పూజరులకు ఏవిదంగా గౌరవ వేతనం ఇస్తున్నారో అదేవిదంగా మా షెడ్యూల్ తెగలోనీ ( కిక్రి )వాయించి పెన్ కరుణ్, పెన్ పూజ చేసే వారికి కూడా గౌరవ వేతనం ఇవ్వాలి డిమాండ్ చేస్తూ పర్ధన్ జాతి అభివృద్ధి కై ప్రభుత్వం ముందు కొన్ని డిమాండ్ లను తీసుకెళ్లాలని నిర్ణయించారు 1)పర్ధాన్ తెగను ్రాఋ+ లో కలపాలి ప్రభుత్వనీ డిమాండ్ చేస్తున్నాము 2) +ూ మీా చీూ 3 స్థానం లో ఒక కొత్త చట్టం తెచ్చి ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యాలు చేపట్టాలి డిమాండ్ చేస్తున్నాము. 3)తక్షణమే బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చెయ్యాలి ప్రభుత్వాని కోరుచునాము. 4)రాష్ట్రంలోని అర్హులైన ఆదివాసీ పర్ధాన్ తెగకు చెందిన గిరిజన బిడ్డలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలి కోరుచున్నాము. 5)భూమి లేని నిరుపేద పర్ధాన్ తెగకు చెందిన గిరిజనులకు 3 ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలి కోరుచున్నాము. 6) వెనుక బడిన పర్ధాన్ తెగకు చెందిన నిరుద్యోగులకు స్కిల్ డెవలప్ చెప్పిచి ఆదుకావాలని వారికీ స్వయం ఉపాధి కల్పించాలిరాష్ట్ర ప్రభుత్వన్ని కోరానున్నట్లు తెలిపారు ఈకార్యక్రమం లో జిల్లాలోని పర్ధన్ కుల పెద్దలు పాల్గొన్నారు





# ప్రజా ఉద్యమ నేత కట్టెభోయిన వెంకటేశ్వర్లు వర్ధంతి ఘనంగా నిర్వహణ

**గార్ల , ఏప్రిల్ 6(నేషనలిస్ట్ వాయిస్ )**

గార్ల మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు కట్టెభోయిన వెంకటేశ్వర్లు 21వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ శాఖ కార్యదర్శి దూపాటి జనార్దన్ జెండాను ఆవిష్కరించగా, అనంతరం స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, వెంకటేశ్వర్లు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ప్రజా నాయకుడని, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,సీనియర్ నాయకులు కట్టెభోయిన భిక్షమయ్య,రాగం సత్యనారాయణ,ఇల్లుటూరి వెంకన్న,దారావత్ వీరన్న,రాగం బాబు,రాగం రాము,గుగులోత సక్ర, పున్నం వెంకన్న,చౌకాల బిక్షం,కట్టెభోయిన పిచ్చయ్య,బండి ఉప్పయ్య,సర్వర్ మీయా,తోకల పుల్లయ్య,ప్రవీణ్,రాగం పుల్లయ్య,రవిశెంకర్,శ్రీను,మంగ్యా తదితరులు పాల్గొన్నవారు



# రోజు రోజుకు బిజెపి ఎదుగుదల.. కాంగ్రెస్ కనుమరుగవు గాక

- మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయి ఆకాంక్ష నెరవేరింది
- 2సీట్ల నుంచి దేశ అధికార పీఠాన్ని అధిరోహించినది బిజెపి
- పాలకుర్తి మండలం బిజెపి అధ్యక్షులు మారం రవికుమార్
- పాలకుర్తిలో ఘనంగా బిజెపి ఆవిర్భావం దినోత్సవం వేడుకలు
- పార్టీ జెండాను ఎగురవేసిన మారం రవికుమార్, పార్టీ శ్రేణులు



**జనగామ జిల్లా,ఏప్రిల్6(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయి చెప్పినట్లుగానే రెండు సీట్లు గల బిజెపి రోజురోజుకు ఎదుగుతూ ఉంటే కాంగ్రెస్ దినదినం దిగజారుతూ కనుమరుగు కావడం జరుగుతుందన్న వారి ఆకాంక్ష నెరవేరిందని పాలకుర్తి మండలం బిజెపి అధ్యక్షులు మారం రవి కుమార్ స్మరించుకున్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మారం రవికుమార్ పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారం రవి కుమార్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ తొలినాళ్లలో పార్లమెంటులో కేవలం రెండు సీట్లు ఉన్నటువంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరాగాంధీ భాజపాను హేళన చేస్తూ ఈ రెండు సీట్లతో మీరు ఏం సాధిస్తారు అని మాట్లాడారని, అదే సందర్భంలో అప్పటి భాజపా నేత అటల్ బిహారీ వాజ్పేయి మాట్లాడుతూ ఈరోజు మేము కేవలం రెండు సీట్లు ఉన్నాం కావచ్చు కానీ ఏదో ఒక రోజు మా శిష్యులు వస్తారు మేము మీ స్థానం లకు, మీరు మా స్థానంలకు వచ్చేందుకు పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేస్తారని చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. వారి మాటకు తగ్గట్టుగానే రోజురోజుకు కాంగ్రెస్ పరిస్థితి దిగజారుతూ, భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించడమే కాకుండానే అత్యధిక స్థానాలతో పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా ఉంటూ అధికారాన్ని చేపట్టిందని రాబోయే కాలంలో కూడా భారతీయ జనతా పార్టీ మాత్రమే అధికారంలో కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ కుటుంబ పార్టీ కాదని, ప్రజాస్వామ్య యుతంగా పార్టీ రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముందుకు పోయే పార్టీ అని రోజురోజుకు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెరుగుతున్నారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు భాజపాను ఆదరించాలని రానున్న రోజుల్లో దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా అధికారంలోకి భారతీయ జనతా పార్టీ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కదుదుల నిరంజన్ రెడ్డి, ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్, సీనియర్ నాయకులు దేవసాని కృపాకర్, నునావత్ శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బానోత్ చందు, చిక్కుడు అశోక్, మొగిలి వంశీ, కేరళ కరుణాకర్, వేమునూరి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జైనూర్ మండలం జంగం గ్రామంలో డీజే సిస్టం ను ప్రారంభించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 6 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

జైనూర్ మండలం జంగం గ్రామంలో ఆదివారం రాత్రి నూతన డీజే సిస్టంను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు, జంగం గ్రామ సర్పంచ్ పెందోర్ అర్జున్, ఉప సర్పంచ్ సజత్, నాయకులు రసీద్, చిర్లే లక్ష్మణ్, గులాబ్ సయ్యద్, రహీం అబ్దుల్ షయాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. గ్రామ యువత ఉపాధి దిశగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాకపోవడంతో యువకులు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఇలాంటి డీజే సిస్టంలను ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందాలని సూచించారు. ప్రభుత్వం కూడా యువతకు ఉపాధి కల్పనలో పలు పథకాల ద్వారా సహకారం అందిస్తుందని తెలిపారు.







# ఆరోగ్య శ్రీ అత్యవసర సేవలు ఆపవద్దు!!

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎం సి హెచ్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అందిస్తున్న సేవల గురించి వివరించారు అనంతరం ఎమ్మెల్యే గత ఏడాది కాలంలో ఆయా ఆసుపత్రుల్లో నమోదైన ఒపీడీ, ఐపీడి, రెఫర్ కేసుల వివరాలను ఆరా తీశారు. దీనిపై సూపరిండెంట్ స్పందిస్తూ జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు మొత్తం 3.65 లక్షల ఒపీడీ నమోదు కాగా, 33 వేల ఐపీడి నమోదైనట్లు తెలిపారు. నెలకి సగటున 90 నుంచి 150 కేసులను మహబూబ్నగర్ కు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారుహై రిస్క్ ఉన్న కేసులను సిస్టం లో ఎంట్రీ చేసిన తర్వాత సమాచారం అందించి రిఫర్ చేయాల్సి వస్తుందని తెలిపారు ఎమ్మెల్యే స్పందిస్తూ జిల్లాలోని ఆసుపత్రికి వచ్చే రోగులను, లేదా అత్యవసర కేసులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయకుండా ఉండేందుకు ఇక్కడ కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకోసం ఏమేం అవసరం ఉన్నాయో నివేదిక అందించాలని అధికారులకు సూచించారువైద్యుల నివేదిక ప్రకారం ఆస్పత్రులకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.జిల్లాలో ఐసీయూ ఏర్పాటు చేయడానికి ఏమేం సౌకర్యాలు ఉండాలో సూచించాలన్నారుఆయా సౌకర్యాలకు సంబంధించి వైద్యశాఖ అధికారులు నివేదిక అందించి ఐసీయూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దని సూచించారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు జిజిహెచ్, ఎం సి హెచ్ లలో కనీస మౌలిక వసతులకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉంటే వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పెబ్బేర్ లో ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖిల్లా గణపురం మండలం లోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించడంపై ఎమ్మెల్యే అధికారులకు తగు సూచనలు చేశారు. నైట్ టైం ఆస్పత్రుల్లో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే



సూచించారు ఇక వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య మెరుగ్గా ఉందని, అదేవిధంగా చిన్నపిల్లల వైద్యం, కంటి చికిత్స సంబంధించిన విభాగాల్లో వనపర్తి వైద్యశాఖ పనితీరు బాగుందని ఎమ్మెల్యే అభినందించారు జీజిహెచ్, ఎం సి హెచ్ కు సంబంధించి ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై సంబంధిత విభాగాల హెచ్వోడీలు అందరూ కలిసి నివేదిక రూపొందించి సమర్పించాలని తద్వారా వాటిని ఏర్పాటు చేసేందుకు ముందుకెళ్లడం జరుగుతుందని తెలిపారు వీటితో పాటుగా ఆసుపత్రుల్లో ఆయా విభాగాల్లో సిబ్బంది కొరత ఉందని అధికారులు ప్రస్తావించగా ఔట్సోర్సింగ్ లో ఉన్నవారిలో సర్దుబాటు చేయాలని సూచించారు ఆస్పత్రిలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన వైద్య సామాగ్రిని చక్కగా వినియోగించుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ అరుణ కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఆర్ఎంవో రెడ్డి కుమారి, ఐఎంఏ ప్రెసిడెంట్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 6.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో వివిధ ఆరోగ్య సమస్యలతో సాయం కోసం దరఖాస్తు చేసుకున్న బానోత్ యామిని 16 వేలు,భూక్యా స్వప్న 39 వేలు,బుర్ర సతీష్,18 వేలు,కుమ్మర మౌనిక 10 వేల ఐదు వందలు,రంగు సారయ్య 60 వేలు,కొత్తపల్లి ఉత్తరమ్మ 15వేలు,పసుపులేటి నరసింహయ్య 23 వేల ఐదు వందలు, తక్కడపల్లి పద్మ 29 వేలు రూపాయల 8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకస్మిక అనారోగ్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఆదుకుంటుందని కోరం కనకయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడ సాయిక్రిష్ణ,వడ్డే ఉదయ్,వార్డు సభ్యులు చల్ల సురేష్,కొల్లిపాక రవి తదితరులు పాల్గొన్నారు.




# అరగంట వ్యాయామం ఎంతో ఆరోగ్యం ఎమ్మెల్యేమేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

మనిషి ఈరోజు వారి కార్యక్రమాల్లో వ్యాయామానికి ఎంతో ప్రాధాన్యత ఉందని రోజు అరగంట వ్యాయామం చేస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు సోమవారం వనపర్తి పట్టణంలోని కొత్తకోట రోడ్డులో జగత్ పల్లి గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు నూతనంగా ఏర్పాటు చేసుకున్న అధునాతన గోల్డెన్ జిమ్మును ఎమ్మెల్యే ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 30 నిమిషాలపాటు జిమ్ లో వ్యాయామం చేయడం ద్వారా మనిషిలోని డయాబెటిస్, రక్తపోటుగుండె సంబంధిత వ్యాధులు, ఆర్థరైటిస్ మరియు క్యాన్సర్ ప్రమాదం తగ్గించుకుని రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చునని సూచించారుదినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి అధునాతన జిమ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని యువకుడు గణేష్ ను అభినందించారుకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాధవి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, బి కృష్ణ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఆశ్రమ పాఠశాలల వద్ద రాత్రి వేళల్లో పోలీసు గస్తీ పెంచాలి


- ఎస్ఐకి వినతిపత్రం అందజేసిన ప్రిన్సిపల్ చందు, ఉపాధ్యాయులు
- బెల్ట్ షాపుల వద్ద ప్రభుత్వ ఉద్యోగులు కనిపిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ హెచ్చరిక
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టీకరణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 06.**

పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గిరిజన ఆశ్రమ పాఠశాల, గిరిజన స్పోర్ట్స్ స్కూల్ పరిసరాల్లో రాత్రి సమయాల్లో పోలీసు పెట్రోలింగ్ పెంచాలని కోరుతూ గిరిజన స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ చందు మరియు ఉపాధ్యాయ బృందం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)కు సోమవారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా రాత్రి వేళల్లో నిరంతర గస్తీ అవసరమని వారు విన్నవించారు.

**బెల్ట్ షాపుల వద్ద ప్రభుత్వ ఉద్యోగులా?**

వినతిపత్రం స్వీకరించిన అనంతరం ఎస్ఐ స్పందిస్తూ పలు ఆసక్తికరమైన మరియు ఘాటైన వ్యాఖ్యలు చేశారు: విధుల్లో ఉండాల్సిన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు తమ పనివేళల తర్వాత లేదా విధి నిర్వహణ సమయంలో బెల్ట్ షాపుల వద్ద కనిపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్ఐ అసహనం వ్యక్తం చేశారు. రాత్రిపూట విద్యార్థులకు స్టడీ అవర్స్ ముగిసిన తర్వాత రాజాపురం సెంటర్ లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో మందు దుకాణాల వద్ద ఏ ప్రభుత్వ ఉద్యోగి కనిపించినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. అటువంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎస్ఐ వ్యాఖ్యల నేపథ్యంలో, కిన్నెరసాని పరిసరాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని బాధ్యతాయుతమైన వర్గాలు కోరుతున్నాయి. విధులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం లేదా బహిరంగంగా మద్యపాన కేంద్రాల వద్ద కనిపించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ చందుతో పాటు పలువురు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 6.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో సింగారం టు కాలనీలో కొమరి దుర్గాప్రసాద్ నూతన ఇందిరమ్మ ఇంటిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తపేట సర్పంచ్ భూక్యప్రవీణ్ నాయక్ తో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు.అలాగే ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్ల సురేష్,బాలరాజు,రవి, ధనసరి వీరభద్రం,సతీష్, ఉపేందర్, ప్రశాంత్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు ఏప్రిల్ 06(నేషనలిస్ట్ వాయిస్ )**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ దేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 135 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం కింద మంజూరైనరూ. 1,35,15,666 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేపంపిణీచేశారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం.శ్రావణ్,కుమార్,ఆయా గ్రామాల సర్పంచ్లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం అండగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. పార్టీల కచ్చితంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగళి ఉష, కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.




# దేశిని రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఏప్రిల్ 6.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గ్రామ కాంగ్రెస్ నాయకులు దేశిని రాంబాబు తండ్రి దేశిని కొమరయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి బాధితుడి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పి అంత్యక్రియలో పాల్గొన్నారు.రాంబాబు కుటుంబానికి పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.



# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(ఏప్రిల్06)**

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే దాము ఇంటి వద్ద భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ మాట్లాడుతూ ఏకాత్మ మానవవాద సైద్ధాంతిక పునాదుల మీద ఏర్పడి దేశ నిర్మాణంలో సమస్యల పరిష్కారనికి భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. అప్పుడు 3 ఎంపీ స్థానాలతోని మొదలైన ప్రస్థానం 300 పైచిలుకు ఎంపీలతో ఏర్పడి ఈరోజు 19 రాష్ట్రాలలో అధికారంలో ఉండి అప్పుడు కేంద్రంలో ప్రధానమంత్రిగా వాజ్పేయి ప్రభుత్వం ఏర్పాటు చేసి అభివృద్ధి బాటలో నడిపించడం జరిగింది 2014 నుండి ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికీ మూడు పర్యాయాలు అధికారంలో ఉంటూ ప్రభుత్వాన్ని ముందుకు సాగిస్తున్నారు అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుంది అభివృద్ధిని చూసి ఇతర దేశాలు భారతదేశం వైపు చూడడం జరుగుతుంది రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ ని అధికారంలోకి రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్,రఘు, ఉపాధ్యక్షులు మద్దెల లావణ్య, తొగిటి రమేష్, సుంకే అశోక్, నాయకులు అరిసె మురళి, ధర్మపురి వేణు,పుడుకారం కిషోర్ రెడ్డి,కొల్లపు శ్రీనివాస్,మిట్టపల్లి కృష్ణమూర్తి,జగన్,పట్టణ కార్యదర్శులు అరిగేల రాకేష్, కోయల్కార్ లింగేశ్వర్,కాదస్తు శ్రీనివాస్,కోశాధికారి తల్లోజు భాస్కర్, ఎదులాపురం కుమార్, బీజేవైఎం నాయకులు బొడ్ల నరేష్ శ్రీకాంత్,గోపవేని రమేష్ యాదవ్, గుండవేని శేఖర్,అరిగేలా అజయ్, నాయకులు సంకు ప్రసాద్,కటకం వేణు,గుంటుక హనుమాన్లు, శ్రీనివాస్,రాజయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దళితులంతా సంఘటితం కావాలి

## బిజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులు
## కేసిఆర్ పాలనను తలపిస్తున్న కాంగ్రెస్ పరిపాలన
## నిధుల కేటాయింపులో చిన్నచూపు
## ఏజెన్సీ ప్రాంతాల్లో అనాదిగా అన్యాయం
## ఏప్రిల్ 17,18న జరిగే డిహెచ్పిఎస్
## రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి
## మారుపాక అనీల్, ఎస్కె సాబీర్ పాషా, నలిగటి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 06.**




కొత్తగూడెం తరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్షత, పోపిడీకి గురవుతున్న దళితులంతా సంఘటితమైన నాడే సమస్యలను అదిగమించే అవకాశం ఉంటుందని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్ అన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ డిహెచ్పీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేన అనీల్ మాట్లాడుతూ అంటరాని తనం అనే అమానవీయ దురాచారానికి దళితులు తరతరాలుగా బలైపోతున్నారని, సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలను ఎదుర్కొంటున్నారని, దీనిని తప్పికొట్టేందుకు దళితులంతా ఏకం కావాలన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులు అణిచివేతకు గరువుతున్నారు. దేశంలోని నరేంద్రమోడి పాలనలో దళితులపై దాడులు 400 రెట్లు పెరిగాయని, ఉత్తర భారతంలో దళితులపై జరుగుతున్న అగాయిత్యాలు వర్ణించతరం కాదన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, కూల నిర్మూలన కాగితాలకే పరిమితమైందన్నారు. డా.బి. ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు పాలకుల విధానాల వల్ల అపహాస్యం పాలవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పాలకులు పాతరవేస్తూ ప్రైవేటీ కరణవైపు మొగ్గు చూపుతున్నారని, తద్వారా దళితులు ఉపాధి అవకాశాల్లో వెనుక్కు నెట్టబడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల రిజర్వేషన్ సౌకర్యం ఉద్యోగ అవకాశాలు పొందే దళితులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం దేశంలో రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి కనీసం రెండు వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్దంగా కేటాయిచాల్సిన 20శాతం నిధులను ఏనాడూ కేటాయించలేదని, అరకొర కేటాయింపులు కూడా దళిత వర్గాల సంక్షేమానికి వినియోగించకుండా పాలకులు దారిమళ్లిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించాల్సిన నిధుల్లో గణనీయమైన తగ్గింపు, కోతలు విధింపుతో వివక్షత కొనసాగుతోందన్నారు. 2017-18లో ఎస్సీ సబ్ ప్లాన్ రద్దు చేయడం ద్వారా బిజేపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దేశంలో 58 శాతం మంది దళితులు భూమిలేని వారు ఉన్నారని, దళితులు సాగు చేసుకుంటున్న భూముల్లో 50 శాతానికి పైగా నీటి సదుపాయం లేదని, దళిత జనాభాలో 65 శాతం ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో తరాలుగా జీవనం సాగిస్తున్న దళితులు అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో కూడా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. గిరిజనులతో పాటు జీవనం సాగుతున్న దళితుల పోడు భూములకు ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిహెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, నిధులు, నీళ్లు, నియామకాల పేరుతో అధికారంలోనికి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం ధరణి పేరుతో దళితులు భూములను లాక్కుందని, ఊరి చివరిన సాగుచేసుకునే దళితుల భూములను స్మశాన వాటికలు, పార్కులు, వనాల పేరుతో లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారం చేపట్టిన వెంటనే భూమిలేని నిరుపేద దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మాట తప్పారని, గత ప్రభుత్వం మాదిరిగానే ఈ కాంగ్రెస్ పాలన ఉందని, ఎన్నికల హామీలో భాగంగా దళితులకు చెవళ్ల డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నిలుపుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో దళితుల ఆర్థిక, రాజకీయ సమాజిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత నిర్మూలన కొరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు, పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందు కోసం ఈ నెల 17,18 తేదీల్లో వరంగల్ వేదికగా జరిగే డిహెచ్పిఎస్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రథం చేయాలన్నారు. అనంతరం మేయర్ మూడ్ గణేష్తో పాటు దళిత సామాజిక వర్గానికి చెందిన నూతన కార్పోరేటర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె రత్నకుమారి, మోహన్ రావు, పోలమూరి ధనలక్ష్మీ, మేయర్

# ప్రతి గ్రామ గ్రామానికి వస్తా

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తా..
## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**వెలగటం ఏప్రిల్6 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ లో కళ్యాణ లక్ష్మి సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత పార్టీలకు తీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి వచ్చి సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. వివిధ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న 78 మంది లబ్ధిదారులకు రూ. 25.40 లక్షల విలువైన చెక్కులను మంత్రి ఈ సందర్భంగా అందజేశారు. ముగ్గురు దివ్యాంగులకు మంత్రి స్కూటీలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపుదాడి

**చిట్యాల ఏప్రిల్ 6 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై సమాచారం అందుకున్న చిట్యాల పోలీసులు మెరుపు దాడి చేశారు ఎస్ఐ పోచంపల్లి సతీష్ గమ ఆదేశాల మేరకు కానిస్టేబుళ్లు లాల్ సింగ్ మరియు రంజిత్ లు ఘటనా స్థలానికి చేరుకొని ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. , తిరుమలాపూర్ శివారులో పేకాట ఆడుతున్న తొంగరి మోతీలాల్, కుమ్మరి రాము, ఆరెల్లి సతీష్, కంచర్ల నాగరాజు మరియు కంచర్ల మధు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి:నగదు 3,300 రూపాయలుమరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. చిట్యాల మండల పరిధిలో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఎస్ఐ సతీష్ ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరించారు. గ్రామాల్లో జూదం (పేకాట), మద్యం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తాం అని తెలిపారు ఎవరైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. యువత మరియు ఉపాధి పొందుతున్న వ్యక్తులు ఇలాంటి జూద వ్యసనాలకు బానిసై తమ జీవితాలను, కుటుంబాలను రోడ్డున పడేసుకోవద్దని, నేర చరిత్ర నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు మరియు పాస్‌పోర్ట్ వంటి సౌకర్యాలకు ఆటంకం కలుగుతుందని హెచ్చరించారు. “చట్టం తన పని తాను చేసుకుపోతుంది. జూదానికి దూరంగా ఉండి, ప్రశాంతమైన సమాజ నిర్మాణానికి సహకరించండి అని తెలిపారు



# సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పిప్రి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 6 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

బజార్హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కూడా సుగుణక్క పాల్గొన్నారు. అంతక ముందు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు సుగుణక్క శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.





# క్రీడలతోనే దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం

## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..

### కొత్తగూడెంలో బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 06.**

కొత్తగూడెం క్రీడలతోనే దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కుతుందని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు.సోమవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లోగల పాత కొత్తగూడెం ప్రాంతంలో " ఎస్ అండ్ టి - బూమ్ బూమ్ స్ట్రైకర్స్" బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా.. యువత క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. ప్రతిరోజు తమకి ఇష్టమైన క్రీడను ఎంచుకొని సాధన చేస్తే చదువుతోపాటు క్రీడల్లో రాణించగలిగే ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం అభివృద్ధి చెందుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనసాగిస్తున్న రోజుల్లో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడా మైదానాల వైపు అడుగులు వేయాలన్నారు. విద్యార్థులు తమ పిల్లల పట్ల చదువులో ఎలాంటి ప్రోత్సాహం అందిస్తున్నారో.. క్రీడల వైపు సైతం అదే విధంగా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు, సంరక్షకులకు సూచించారు. ఇలాంటి ఇండోర్ బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులు డి. వెంకటస్వామి, మహమ్మద్ అస్లాం లను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామని అన్నారు. యువత క్రీడల పట్ల ఆకర్షితులై ఇలాంటి బాక్స్ క్రికెట్ ను సద్వినియోగం చేసుకొని వారి యొక్క క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవాలని అన్నారు. అదేవిధంగా 11వ డివిజన్



కార్పొరేటర్ పడాల ఆకాంక్ష మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే, భవిష్యత్తులో క్రీడా రిజర్వేషన్ తో పాటు జీవితాల్లో త్వరితగతిన స్థిరపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సూచించారు. ప్రతి విద్యార్థి, విద్యార్థిని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం బాక్స్ క్రికెట్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా బ్యాటింగ్ చేయగా మేయర్ మూడ్ గణేష్ బౌలింగ్ చేసి ఈ క్రీడలను ప్రారంభించారు. ఈ క్రమంలో నిర్వాహకులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిథులను శాలువాతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి బాక్స్ క్రికెట్ కు విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఆహ్వానించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బ్యాండ్ భవాని, గోనె సురేష్, 52వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ కళావతి,సహాయకులు గుణ సురేష్, మహమ్మద్ సిరాజ్, హసన్ కుమార్, మహమ్మద్ అలీ, యాకూబ్ పాషా, భాను ప్రసాద్,అయోధ్య, శ్రీకాంత్,వికాస్, అలీమ్, అక్రమ్, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ.1,00,116 విరాళం

## 12వ వార్డు కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి

**పెబ్బేరు ఏప్రిల్06 (నేషనలిస్ట్ వాయిస్ )**

పెబ్బేరు పట్టణంలోని 200 ఏళ్లనాటి మిట్ట ఆంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం 12వ వార్డు కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి రూ. 1,00,116/- విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం అందించి భక్తి చాటుకున్న కౌన్సిలర్ వల్లపు రెడ్డి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అభినందించారు. వారి కుటుంబ సభ్యులకు ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.



# బునియాదిపురం గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ.

**పెబ్బేరు, ఏప్రిల్06, నేషనలిస్ట్ వాయిస్**

బునియాదిపురం గ్రామంలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధి దిశగా కీలకమైన ఈ కార్యక్రమంలో ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు, గ్రామ అధ్యక్షులు మేకల గోవిందు, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి హాజరయ్యి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు వనం సహదేవుడు, గుంటి సత్యం, మారమోని రమేష్ మరియు గ్రామస్తులు మద్దిలేటి, చిన్న రాముడు గుంటి రాములు, మారుమోని సత్యం, క్యాతమోని ఎల్లస్వామి పాల్గొన్నారు.గ్రామంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి మేలు చేకూరనుంది. ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తవ్వాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.



# రోటిగూడలో ఘనంగా బీజేపీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జన్నారం6 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోగల రోటి గోడలో సోమవారం భారతీయ జనతా పార్టీ 47వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, నాయకత్వం లో మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు, జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య ,మండల్ఉపాధ్యక్షులు మేడ నరహరి, శక్తి కేంద్ర ఇన్చార్జి సేపురు గోపాల్ ల నాయకత్వం లో పార్టీ జెండా ఆవిష్కరించి,స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా రోటీగూడ గ్రామం లో బూత్ నెం. 297 ,298నీరటి శ్రీనివాస్ ,ఉప్ప రాజన్న,బూత్ అధ్యక్షులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. రోటి గూడా గ్రామపంచాయతీ సర్పంచ్ జిల్ల పెల్లి గోపాల్ ,బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, జాతీయ సేవ, జాతీయత, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిబద్ధత అనే విలువలతో ముందుకు సాగే ఒక మహత్తర జాతీయ ఉద్యమం అని స్పష్టం చేశారు. 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47లోకి అడుగుపెడుతున్న బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలవడం మనందరికీ గర్వకారణం అని చెప్పారు. ఒకప్పుడు జనసంఘ్‌గా ప్రారంభమైన ఈ ప్రయాణం, అనంతరం 1980లో ముంబైలో అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకుని, తన సిద్ధాంతబలం, క్రమశిక్షణ గల కార్యకర్తల శ్రమ, జాతీయ సేవ పట్ల అచంచల నిబద్ధతతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని అని అన్నారు విశాలమైన సభ్యత్వ బలం, దాదాపు 21 రాష్ట్రాల్లో ప్రభుత్వాలతో పార్టీ భారతీయ రాజకీయాల్లో శక్తివంతమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. ఈ అభివృద్ధి పార్టీపై, దాని నాయకత్వంపై దేశ ప్రజలు ఉంచిన విశ్వాసం, నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు. బీజేపీ కేవలం ఒక రాజకీయ సంస్థ మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును మలిచే ఒక శక్తివంతమైన జాతీయ ఉద్యమంగా నిలిచిందని బూత్ అధ్యక్షులు స్పష్టం చేశారు. నిజానికి, వాజపేయి, నరేంద్ర మోదీ దేశ ప్రధానమంత్రులైన తర్వాతనే భారత్ నిజమైన ఆర్థిక మార్పును, అభివృద్ధి కొత్త యుగాన్ని చూడడం ప్రారంభించిందని తెలిపారు. వారి





నాయకత్వం దేశానికి కొత్త దిశను చూపి, అభివృద్ధిని వేగవంతం చేసి, మరింత బలమైన, ఆత్మనిర్భరమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి పునాది వేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం

**పెబ్బేరు, ఏప్రిల్06, నేషనలిస్ట్ వాయిస్**



వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని 12వ వార్డ్ నందు స్వయంభూ శ్రీ మిట్ట హనుమాన్ దేవాలయం భక్తి రసంతో కళకళలాడింది. "జై శ్రీరామ్" నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతూ ఆధ్యాత్మిక వాతావరణం నిండిపోయింది. పూలతో అద్భుతంగా అలంకరించిన దేవాలయం దర్శనార్థం వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పవిత్ర క్రతువులు జరగగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా తీర్చిదిద్దారు. అలాగే నవగ్రహాల ప్రతిష్ట కూడా నిర్వహించగా, భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమ కోరికలను వెల్లడించారు. ఇక శివాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కూడా నిర్వహించడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ధ్వజస్తంభంపై ఏకశిలపై 108 సార్లు "జై శ్రీరామా" అక్షరాలను చెక్కించడం ఒక ప్రత్యేక విశేషంగా నిలిచింది. కని విని ఎరగని రీతిలో ఈ అద్భుతాన్ని ఆలయ అర్చకులు భక్తులకు చూపించి ఆకట్టుకున్నారు.అంతేకాక, హనుమంతుడికి వాహనం కూడా ఉంటుందని తెలియజేస్తూ, హనుమంతుడి వాహనంగా ఒంటెను ప్రతిష్టించడం మరో విశేషంగా మారింది. సాధారణంగా ప్రజలకు తెలియని ఈ అంశాన్ని ఆలయ అర్చకులు, ఆలయ నిర్వాహకులు ఉంటే విగ్రహాన్ని ప్రతిష్టించడం భక్తుల్లో ఆసక్తి రేకెత్తించారు. వాల్మీకి రామాయణంలో లేని ఈ విశేష కథనంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే ఆలయ అర్చకులతో ప్రత్యేకంగా మాట్లాడాల్సి ఉందని, త్వరలో మా ఛానల్ ద్వారా పూర్తి కథనం అందిస్తామన్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తానికి, భక్తి, సంప్రదాయం, విశేష ఆచారాల సమ్మేళనంగా ఈ మహోత్సవం పెబ్బేరు పట్టణంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని వసతులు ఏర్పాటు చేసి 10 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ ఘనంగా ఏర్పాటు చేశారు.

# గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి సమావేశం

**చిట్యాల ఏప్రిల్ 6 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

నైన్ పాక, జడల్ పేట గ్రామంలో గ్రామ సర్పంచులు ఉప సర్పంచుల సమక్షంలో ఆరోగ్యలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జయప్రద సూపర్వైజర్ హాజరై అంగన్వాడీ కేంద్రాలలో జరుగు కార్యక్రమాల గూర్చి ముఖ్యంగా పిల్లలను ప్రైవేటు స్కూల్ కి పంపకుండా కేంద్రాలకు పంపాలని గర్భవతులు బాలింతలు కేంద్రంలోనే భోజనం చేయాలని ప్రజాప్రతినిధుల సమక్షంలో బాలమృతం చిక్కిలు, పల్లి పట్టీలు పంపిణీ చేయాలని ప్రతి నెల పిల్లల బరువులు, ఎత్తులు చూపించుకోవాలని వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిలారెడ్డి మాట్లాడుతూ కిశోర బాలికలు చదువు, ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత వివిధ వృత్తి శిక్షణలపై అవగాహన కల్పించి మొబైల్స్ కు దూరంగా ఉండాలని బయట వ్యక్తుల మోసపూరిత మాటలకు, ప్రలోబాలకు గురి కాకూడదని వివరించనైనది. ప్రైమరీ స్కూల్ హెచ్ఎం తిరుపతి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం, విలువలతో కూడిన సమాజం ఏర్పడాలి అంటే చిన్ననాటి నుండి పిల్లలందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, వివరించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఎటువంటి సమస్యలున్న అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరిస్తామనిపి ఉన్నారు. అంగన్వాడీ టీచర్స్ సుభద్ర దేవి, సుజాత, కరుణ, వసంత సాధన ,మమత హాజరైనారు. తదుపరి కిషోర్ బాలికల బరువు ఎత్తు చూసి పల్లి పట్టీలు, బాలమృతం, చిక్కిలు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంపంచు నక్క భాస్కర్ కర్రు లక్ష్మీ ప్రతాప్ రెడ్డి ఉపసర్పంచ్ గడ్డి రాములు వార్డు సభ్యులు గర్భిణీ స్త్రీలు బాలింతలు విద్యార్థులు అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు



# మందమర్రిలో సెక్యూరిటీ గార్డుల ఆందోళన

## -220 కుటుంబాలు ఉపాధి కోల్పోయిన దుస్థితి

## కొత్త టెండర్ వెంటనే -పిలవాలని సిఐటియు డిమాండ్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 6 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా పరిధిలో గల మందమర్రి డివిజన్లో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల కొత్త టెండర్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా దాదాపు 220 కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యపై ఎస్సికెఎస్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, ఆందోళనకు పిలుపునివ్వగా భారీ సంఖ్యలో సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.సోమవారం మందమర్రి మార్కెట్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేసిన అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోరాటానికి మద్దతుగా సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీతో పాటు మున్సిపల్ యూనియన్ నాయకులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులను టెండర్ ఆలస్యాన్ని కారణంగా చూపిస్తూ ఉపాధి నుంచి దూరం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులుగా "రేపు, మాపు" అంటూ టెండర్ ప్రక్రియను ఆలస్యం చేయడం వల్ల కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. సంస్థ ఆస్తులను కాపాడే సెక్యూరిటీ గార్డులకే పని రక్షణ లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ఏరియా జిఎం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త టెండర్ పిలిచి, పాత కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాలన్నింటినీ, ప్రజల మద్దతును కూడగట్టి పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, బెల్లంపల్లి మండల కార్యదర్శి చల్లూరి దేవదాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాసర్ల రాజాలింగు తదితరులు, పెద్ద సంఖ్యలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656